


visit us @ https://www.suryaepaper.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 2 ఫిబ్రవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 103
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం శుక్ల పక్షం పాడ్యమి తె.3.02, ఆశ్లేష రా.12.09, వర్జ్యం మ.1.15 నుంచి 2.49 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

# తగ్గనున్న ఆర్థిక లోటు

## పెరగనున్న మూలధన వ్యయం!

- బడ్జెట్‌లో నిర్మల కీలక ప్రకటనలు
- బడ్జెట్ తర్వాత విద్యార్థులతో భేటీ
- ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనే బడ్జెట్ ప్రధాన లక్ష్యమన్న నిర్మల
- ఆరోగ్య మంత్రిత్వ శాఖకు 10% అధికంగా రూ.1.06 లక్షల కోట్లు
- దేశవ్యాప్తంగా లక్ష మంది అనుబంధ ఆరోగ్య నిపుణుల సృష్టికి ప్రతిపాదన
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపడమే ధ్యేయమని వివరణ



**BUDGET 2026-27**



నేడు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ బడ్జెట్.. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్" స్ఫూర్తితో 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆమె అన్నారు.



### బడ్జెట్‌లో రూపాయి రాక




| |
|---|
| అప్పులు - 24 శాతం |
| ఆదాయ పన్ను - 21 శాతం |
| కార్పొరేషన్ పన్ను - 18 శాతం |
| జీఎస్టీ, ఇతర పన్నులు - 15 శాతం |
| పన్నేతర ఆదాయం - 10 శాతం |
| ఎక్సైజ్ డ్యూటీ - 6 శాతం |
| కస్టమ్స్ ఆదాయం - 4 శాతం |
| రుణం లేని మూలధనం - 2 శాతం |

### బడ్జెట్‌లో రూపాయి పోక




| |
|---|
| రాష్ట్రాలకు పన్నుల్లో వాటా 22 శాతం |
| రుణాలకు వడ్డీ చెల్లింపులు 20 శాతం |
| కేంద్ర ప్రభుత్వ పథకాలు - 17 శాతం |
| రక్షణ రంగానికి - 11 శాతం |
| కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు - 8 శాతం |
| ఆర్థిక సంఘం, ఇతర బదిలీలు - 7 శాతం |
| ఇతర ఖర్చులకు - 7 శాతం |
| ప్రధాన సబ్సిడీలకు - 6 శాతం |
| సివిల్ పెన్షన్లకు - 2 శాతం |

**మొత్తం బడ్జెట్ రూ.53.5 లక్షల కోట్లు**

మూలధన వ్యయం
**రూ.12.2 లక్షల కోట్లు**

బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు
**రూ.10,000 కోట్లు**





## వికసిత భారతావని లక్ష్యం

- మేక్ ఇన్ ఇండియాకు పెద్ద పీట
- సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ. 40 వేల కోట్లు
- కంటెయినర్ల తయారీ కోసం రూ.10 వేల కోట్లు
- టెక్స్‌టైల్స్ రంగం బలోపేతానికి ఐదు సూత్రాల ప్రణాళిక
- చైనా, బంగ్లాదేశ్‌ల ఆధిపత్యానికి గండికొట్టేలా చర్యలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## క్రీడారంగానికి భారీగా కేటాయింపులు




- మరో పదేళ్లపాటు ఖేలో ఇండియా మిషన్ కొనసాగింపునకు ప్రతిపాదన
- దేశీయంగా క్రీడా పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ప్రత్యేక చొరవ
- భవిష్యత్ ఛాంపియన్ల కోసం రూ. 10,000 కోట్లతో గ్రోత్ ఫండ్

వివరాలు లోపలి పేజీల్లో

## అంతా ఇంతే!




జనాలను రోడ్డు మీద పడేసే బడ్జెట్ అంటున్నారు సార్ ప్రతిపక్షాలు !

## వికసిత్ భారత్‌కి రోడ్‌మ్యాప్

- బడ్జెట్‌పై ప్రధాని మోడీ వ్యాఖ్యలు
- 140 కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబం
- రైతులు, యువత, మహిళలు సంక్షేమానికి కొత్త అవకాశాలు
- లోకల్ టు గ్లోబల్ స్థాయికి ఎదిగేలా మౌలిక వసతుల కల్పనకు ఊతం

కేంద్ర బడ్జెట్-2026 భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ గా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ రూపొందించామని అన్నారు. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ఈ బడ్జెట్ ప్రతిబింబించిందని చెప్పారు.


6 లో

## బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ఇది

- అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం
- 2047 వికసిత్ భారత్ దిశగా సాగే ప్రయత్నం
- కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతం
- మూడు హైస్పీడ్ ట్రైన్ కారిడార్లతో రాష్ట్రానికి లాభం
- ఏఐ టెక్నాలజీతో శరవేగంగా మన దేశం
- కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన ఏపీ సీఎం చంద్రబాబు

2047 వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింత దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్టు సహకరించేలా ఉంది. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది.


2 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఒక దశలో సెన్సెక్స్ 2,300 పాయింట్లు
- నిఫ్టీ 750 పాయింట్లకుపైగా నష్టపోయిన సూచీలు
- ప్రారంభంలో పెట్టుబడిదారులకు రుచించని బడ్జెట్

## వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్


6 లో

- బడ్జెట్‌పై పార్లమెంట్ వేదికగా స్పందిస్తానన్న రాహుల్ గాంధీ
- బడ్జెట్ నిస్సారంగా ఉందని కాంగ్రెస్ విమర్శలు

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్ అని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు.'యువతకు ఉద్యోగాలు లేవు, కుంగుతున్న తయారీ రంగం, పెట్టుబడులను వెనక్కు తీసుకుంటున్న ఇన్వెస్టర్లు, సంక్షోభంలో రైతాంగం, అంతర్జాతీయ సంక్షోభాలతో వీటన్నిటినీ బడ్జెట్‌లో పట్టించుకోలేదు.




# బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ఇది

**● అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం ● 2047 వికసిత్ భారత్ దిశగా సాగే ప్రయత్నం ● కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతం ● మూడు హైస్పీడ్ ట్రైన్ కారిడార్లతో రాష్ట్రానికి లాభం ● ఏఐ టెక్నాలజీతో శరవేగంగా మన దేశం ● కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతిః 2047 వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింత దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్టు సహకరించేలా ఉంది. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది. 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్ అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఆదివారం కుప్పంలో సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. . ఈ బడ్జెట్ అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. మూడు హైస్పీడ్ ట్రైన్ కారిడార్లతో రాష్ట్రానికి లాభం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలం లాభాలు అందించేలా బడ్జెట్ రూపొందించారని కొనియాడారు. టెక్నాలజీతో దేశంలో చాలా మార్పు వస్తాయన్నారు. ఏఐ టెక్నాలజీని మన దేశం శరవేగంగా అందిపుచ్చుకుంటోందని చెప్పారు. అరుదైన ఖనిజాలు వెలికితీయడం వల్ల ఏపీలో అభివృద్ధి త్వరగా సాధ్యమవుతుందని చంద్రబాబు తెలిపారు. అరుకు టూరిజం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు మంచి పరిణామమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగానికి ఐఎస్ఎమ్ 2.0 ఎంతో ఊతమిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**యువత సాధికారిత సాధించేలా బడ్జెట్..**

రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింత దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్ సహకరించేలా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందని... వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉందని చెప్పుకొచ్చారు. 2047 వికసిత్ భారత్ డెవలప్‌మెంట్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక మంత్రి బ్యాలెన్స్ డ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని ప్రశంసించారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలు, నెక్స్ట్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్ కు వెళ్తుందని పేర్కొన్నారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలు, నెక్స్ట్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్ కు వెళ్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ ఉంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. 'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగం ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లల్లో కవర్ అవుతాయి. బెంగుళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలు కవర్ అవుతాయి. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయి. హైదరాబాద్, అమరావతి, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు అన్ని అనుసంధానం అవుతాయి. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్లో ఏపీ కూడా ఉంది. అత్యంత విలువైన భార ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెక్స్ టైల్ సెక్టార్‌కు కూడా ఊతమిచ్చారు. మన రాష్ట్రానికి ఈ అంశం చాలా ఉపకరిస్తుంది. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. అరకులో టూరిజం పెరగడానికి దోహదం చేస్తుంది. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయి. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. దీంతో.. భారత్ డేటా సెంటర్ల హబ్‌గా తయారవుతుంది. విశాఖకు గూగుల్ సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. లాజిస్టిక్స్ రంగానికి ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బడ్జెట్టులో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు. టెక్నాలజీ సాయంతో మనదేశంలో అనేక మార్పులు వస్తున్నాయి. మనదేశం ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటోంది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయం వల్ల కొత్తగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్‌లు వస్తున్నాయి. అందులో హైదరాబాద్-బెంగుళూరు.. అనంతపురం, కర్నూలు కవర్ అవుతుంది. హైదరాబాద్-చెన్నై కారిడార్ అమరావతి, తిరుపతి మీదుగా చెన్నై వెళుతుంది. బెంగుళూరు -చెన్నై.. పలమనేరు, చిత్తూరు మీదుగా రాబోయే రోజుల్లో తిరుపతికి కనెక్ట్ చేసే విధంగా ఉంటుంది. ఈ మూడు కారిడార్లు ఏపీని కవర్ చేసే పరిస్థితి వస్తుంది. హైస్పీడ్ రైళ్లు వస్తే.. అమరావతి, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై ఈ నాలుగు సిటీలు.. 5 కోట్ల జనాభా, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా డైనిమిక్ జోన్‌గా తయారవుతుంది. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్ .. ఇందులో ఆంధ్రప్రదేశ్‌ను కూడా చేర్చారు. అరుదైన ఖనిజాల వెలికితీతవల్ల ఏపీకి ఎంతో లాభం. బీచ్ శాండ్‌తో పాటు మన రాష్ట్రంలో వివిధ రకాల మినరల్స్ ఉన్నాయి. డిఫెన్స్, అటామిక్ ఎనర్జీ, సోలార్ ప్యానల్స్, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్‌కి వీటిని ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. ఇది ఒక పెద్ద శుభపరిణామం. ఐఎస్ఎం 2.0.. సెమీ కండకర్టర్ రంగానికి దోహదం చేస్తుంది. ఇది టెక్నాలజీకి పెద్దపేట వేయడమే" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**టెక్స్‌టైల్ సెక్టార్‌కు ఊతం..**

ఐఎస్ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్‌కు రూ.40 వేల కోట్లు పెట్టారు. టెక్స్ టైల్ సెక్టార్‌కు కూడా ఊతమిచ్చారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'మన రాష్ట్రానికి ఈ అంశం చాలా ఉపకరిస్తుంది. పర్యాటకానికి, హాస్పిటాలిటీకి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. మన రాష్ట్రంలో అరకులో టూరిజం పెరగడానికి దోహదం చేస్తుంది. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయి. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. భారత్.. డేటా సెంటర్ల హబ్ గా తయారవుతుంది. విశాఖకు గూగుల్ సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. లాజిస్టిక్స్ రంగానికి ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బడ్జెట్‌లో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దు



కుప్పం : తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై తాను ఎన్ డిడిబి నివేదిక వచ్చాకే మాట్లాడానని, అయినా వైసీపీ నేతలు నానా యాగీ చేశారని వాపోయారు. కల్తీ నెయ్యి ఘటనలో చర్యలు తీసుకునేందుకు సిట్ వేస్తే.. రివర్స్ లో తననే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సీఎం హోదాలో తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని చంద్రబాబు తెలిపారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వాడి వైసీపీ నేతలు తిరుమలలో మహాపాపం చేశారని, వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారని పేర్కొన్నారు. తప్పు చేయడమే కాకుండా.. ఎదురుదాడి చేయడం శోచనీయమన్నారు. కల్తీ చేశారని అప్పుడే చెప్పా. నేను మాట్లాడాక నానా యాగీ చేశారు.. సుప్రీంకోర్టుకు వెళ్లారు. కల్తీ నెయ్యి ఘటనలో దర్యాప్తు కోసం సిట్ వేశాం. నేను క్షమాపణలు చెప్పాలనే పరిస్థితికి వచ్చారు.. వాళ్లనేం అనాలి. వైకాపా నేతల ప్రవర్తన ఎలా ఉంటుందో ఇది ఒక ఉదాహరణ. శ్రీవారు నేను నమ్మే దేవుడు, వేంకటేశ్వరస్వామి దగ్గర నేను సామాన్య భక్తుడినే. వైకుంఠద్వారం గుండా వెళ్లి శ్రీవారిని ఎప్పుడూ దర్శించుకోలేదు. అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో భాగంగానే శ్యామలరావును పంపామని స్పష్టం చేశారు. ఆ సమయంలోనే ఆయన ఎన్ డిడి బి నివేదిక అడిగారని, అది వచ్చాకే తానూ స్పందించానని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లడ్డూ తయారీకి వాడుతున్న నెయ్యిలో జంతుకొవ్వులు ఉన్నాయని ఆనాడే చెప్పినందుకు, కాదని వారించి సుప్రీంకోర్టు వరకూ వెళ్లారన్నారు. తప్పు చేశారని సూటిగా అడిగితే వైసీపీ నేతల ప్రవర్తన ఎలా ఉంటుందనేందుకు ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. తిరుమలకు తాను సామాన్య భక్తుడిగానే వెళ్లి సేవలు చేస్తానని, ఏనాడూ వైకుంఠ ద్వారం నుంచి దర్శనం చేసుకోలేదని, అదజి తన అలవాటు అని సీఎం తెలిపారు. దేవుడిపై నమ్మకం లేకపోతే వదిలేయవచ్చు కానీ.. అపచారం చేయడం మహాపాపంతో సమానమన్నారు అనిల్ కుమార్ సింఘాల్ బదిలీపై ఇప్పుడు మాట్లాడను" అని సీఎం తెలిపారు.

## దూకుడు పెంచిన ఏసీబీ

**● అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు ! ● రాష్ట్రవ్యాప్తంగా వరుస దాడులతో అధికార వర్గాల్లో ఉలిక్కిపాటు ● అవినీతిపై ఉక్కుపాదం.. అధికారుల ఇళ్లపై ఏకకాలంలో తనిఖీలు ● లంచాల కేసుల్లో కీలక ఆధారాలు స్వాధీనం అధికార వర్గాల్లో కలకలం**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం మోపుతోంది. ఒకదాని తర్వాత ఒకటిగా జరుగుతున్న ఆకస్మిక దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. లంచాల మత్తులో మునిగిపోయిన అధికార వర్గాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఎప్పుడు ఏసీబీ అధికారులు తలుపు తడు తారోనన్న ఆందోళనతో పలువురు అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పాతుకుపోయిన అవినీతిని నిర్మూలించాలనే లక్ష్యంతో ఏసీబీ అధికారులు ఫిర్యా దులు, నిఘా సమాచారాన్ని ఆధారంగా చేసుకుని దాడులు చేపడుతున్నారు. ఇళ్లలో, కార్యాలయాల్లో ఏకకాలంలో నిర్వహించిన తనిఖీలు అధికారులను షాక్‌కు గురిచేశాయి. ఉదయం విధులకు హాజరవ్వకముందే ఏసీబీ బృందాలు రంగంలోకి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తనిఖీల్లో భారీగా నగదు, అక్రమ ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులు బయటపడుతున్నాయి. చట్టవిరుద్ధంగా కూడబెట్టిన సంపదను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. ఈ పరిణామాలు ఇతర శాఖల అధికారులకు హెచ్చరికగా మారుతున్నాయి. వరుస దాడులతో ప్రభుత్వ కార్యాలయాల్లో భయం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా లంచాల వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు అప్రమత్తంగా మారారు. కొందరు అధికారులు తమ లావాదేవీలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ చర్యలతో ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. లంచం అడిగిన అధికారులపై ఫిర్యాదులు చేయడానికి పౌరులు ముందుకొస్తుండటం గమనార్హం. అవినీతిపై ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదన్న సంకేతాన్ని ఈ దాడులు బలంగా ఇస్తున్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏసీబీ దాడులు మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అవినీతిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఏసీబీ తన కార్యాచరణను కొనసాగించనుంది. రాష్ట్రవ్యాప్తంగా లంచగొండ్లలో ఈ దాడులు వణుకు పుట్టిస్తున్నాయి.

రాష్ట్రంలో జరిగిన ఏసీబీ దాడుల్లో కొన్ని ఈ ఉదాహరణలు..

- ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యదల మహేశ్వరరావు నివాసం, కార్యాలయం పై ఏసీబీ దాడులు జరిగాయి. ఈ సోదాల్లో సుమారు 9 కిలోల వెండి, 729 గ్రాముల బంగారం, రూ. లక్షల రూపాయల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
- ఏపీ హైకోర్టు నివేదిక ఆధారంగా జనవరి 30న గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని ఐదు చోట్ల న్యాయశాఖ ఉద్యోగుల ఇళ్లపై దాడులు జరిగాయి. ఇందులో ముగ్గురు ఉద్యోగులు , ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులపై కేసులు నమోదయ్యాయి.
- నెల్లూరు జిల్లా దగదర్తి తహసీల్దార్ పాలకృష్ణ నివాసాలపై ఏకకాలంలో 8 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి, భారీగా ఆస్తులు, నగదును గుర్తించారు.
- విజయనగరం జిల్లాలో ఏసీబీలో పనిచేసి ప్రస్తుతం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న హోంగార్డు ఎన్.శ్రీనివాస రావు నివాసాల్లో సోదాలు నిర్వహించగా, సుమారు రూ.20 కోట్ల అక్రమాస్తులు బయటపడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.
- కాడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి, రూ. 79,000 నగదుతో పాటు 2025లో సరైన పత్రాలు లేకుండా జరిగిన 911 రిజిస్ట్రేషన్లను గుర్తించారు.
- తిరుపతి జిల్లా రేణిగుంట కార్యాలయంలో పనిచేసే తిరుమలేష్ అనే ఉద్యోగిని ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ చేశారు. ఇతని వద్ద 1.472 కిలోల బంగారం, 8.77 కిలోల వెండి మరియు 11 స్థిరాస్తులను గుర్తించారు.
- పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న మురళి, ఒక క్యాటరింగ్ కాంట్రాక్టు బిల్లును క్లియర్ చేయడానికి లంచం డిమాండ్ చేసి ఏసీబీ కి అడ్డంగా దొరికిపోయాడు. సర్వీసెస్‌కు సంబంధించి రావాల్సిన రూ. 26.71 లక్షల పెండింగ్ బిల్లుల చెక్కును మంజూరు చేసేందుకు మురళి రూ. 3 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇలా 2025లో ఏసీబీ మొత్తం 115 కేసులు నమోదు చేసింది. ఏసీబీ దాడుల్లో శాఖలవారీగా పరిశీలిస్తే.. అవినీతిలో రెవెన్యూ శాఖ అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో మున్సిపల్, పోలీస్ శాఖలు ఉన్నాయి.

అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం

రాష్ట్రంలో అవినీతిపై ఏసీబీ (అంటీ-కరప్షన్ బ్యూరో) ఉక్కుపాదం చూపిస్తూ కఠిన చర్యలు చేపట్టింది. లంచాల పాలన, అక్రమ లావాదేవీలపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు, విచారణలను వేగవంతం చేశారు. పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది లక్ష్యంగా ఉండటంతో శాఖల్లో భయభీతితో వాతావరణం నెలకొంది. లంచాలు స్వీకరించిన వారిపై సక్రియ దర్యాప్తులు, నగదు, కీలక పత్రాల స్వాధీనం తీసుకోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఏసీబీ స్పష్టమైన సంకేతం ఇచ్చింది: అవినీతికి పాల్పడితే ఎవరికీ మినహాయింపు ఉండదు. ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేసి సహకరించాల్సిన సమయం వచ్చిందని, అవినీతి పాలనపై ప్రభుత్వం కూడా నిబద్ధత చూపించాలని తెలిపింది.

లంచాల సామ్రాజ్యం బట్టబయలు

వరుస ఏసీబీ దాడులతో రాష్ట్రంలో లంచాల సామ్రాజ్యం బట్టబయలవుతోంది. వివిధ శాఖల్లోని కొందరు అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి అక్రమంగా లంచాలు వసూలు చేస్తున్నట్లు విజిలెన్స్, ఏసీబీ అధికారులు గుర్తించారు. ఫిర్యాదుల ఆధారంగా నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో భారీగా నగదు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సేవలు అందించాలంటే లంచం తప్పనిసరి అన్న విధంగా వ్యవస్థ మారిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా అనుమతులు, బిల్లుల మంజూరు, బదిలీలు, పనుల ఆమోదాల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తేలింది. లంచాల దందాలో మధ్యవర్తులు కీలక పాత్ర పోషిస్తున్నారని దర్యాప్తులో వెల్లడైంది. అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు లంచాలు ఇవ్వకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి గోప్యత కాపాడుతామని ఏసీబీ అధికారులు తెలిపారు. అవినీతిరహిత పాలనకే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.

ఫిర్యాదుల వెల్లువ

రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదుల వెల్లువ కొనసాగుతోంది. వివిధ శాఖల్లో లంచాలు, అవకతవకలపై ప్రజలు పెద్ద సంఖ్యలో అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అనుమతులు, బిల్లుల మంజూరు, సర్టిఫికెట్ల జారీ, బదిలీలు వంటి అంశాల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విజిలెన్స్, ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. పలు చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. అవినీతిముక్త పాలన దిశగా చర్యలు మరింత ఉధృతం చేయనున్నట్లు వెల్లడించింది.

అధికార వర్గాల్లో భయం

అవినీతి కేసులపై జరుగుతున్న దాడులు, విచారణల నేపథ్యంలో అధికార వర్గాల్లో భయం నెలకొంది. లంచాలు, అక్రమ లావాదేవీలపై ఫిర్యాదులు పెరుగుతుండటంతో పలువురు అధికారులు అప్రమత్తమయ్యారు. ఆకస్మిక తనిఖీలు, నిఘా చర్యలతో శాఖలన్నింటిలోనూ కలవరం ఏర్పడింది. విజిలెన్స్, ఏసీబీ చర్యలు మరింత కఠినంగా ఉండటంతో విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్న హెచ్చరికలతో అధికార వర్గాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ప్రభుత్వానికి స్పష్టమైన సంకేతం

లంచాలు, అవినీతిపై పెరుగుతున్న ఫిర్యాదులు ప్రభుత్వానికి స్పష్టమైన సంకేతంగా మారాయి. ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుండటంతో అవినీతిని సహించబోమన్న సందేశం బలంగా వినిపిస్తోంది. విజిలెన్స్, ఏసీబీ చర్యలకు ప్రజల మద్దతు లభిస్తుండటం పాలనలో పారదర్శకత అవసరాన్ని స్పష్టం చేస్తోంది. అవినీతిరహిత పాలనకు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కొనసాగనున్న ఏసీబీ దూకుడు

రాష్ట్రంలో అవినీతి నేరాలపై ఏసీబీ దూకుడు కొనసాగనున్నట్లు అధికారులు ప్రకటించారు. లంచాలు, అక్రమ లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులు తీవ్రంగా పరిశీలించడంతో వివిధ శాఖల్లో తనిఖీలు, విచారణలు మరింత ఉధృతం చేయబడ్డాయి. విభాగాలన్నింటిలోనూ అవినీతిలో పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకుని సక్రియ చర్యలు తీసుకుంటూ, నగదు, పత్రాలు స్వాధీనం చేసుకోవడం, విచారణలను వేగవంతం చేయడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. ఏసీబీ ఈ దూకుడుతో స్పష్టమైన సంకేతం ఇచ్చింది: అవినీతిని పక్కన పెట్టి పారదర్శకంగా వ్యవహరించకపోతే ఎవరికీ రాయితీ లేదు. భయపడకుండా ఫిర్యాదులు చేసేందుకు ప్రజలకు ఆహ్వానం పలికింది.

## అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా కేంద్రం 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడం, రాష్ట్రం తరపున మరో 20 శాతం అందిస్తుండటంతో ఈ రంగానికి భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారత సాధించేలా ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు. ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు.

## అంబటి వ్యాఖ్యలకు సభ్య సమాజం విస్తుబోయింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై సభ్యతా సంస్కారాలు మరిచి బూతులు తిట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని శాసనమండలి సభ్యుడు సి. రామచంద్రయ్య అన్నారు. ఎలక్ట్రానిక్ కెమెరాల సాక్షిగా అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రికార్డు అయ్యాయని, కొన్ని ఛానెల్స్ వాటిని ప్రసారం చేయడంతో సభ్యసమాజం విస్తుపోయిందని తెలిపారు. ఆవేశంలో నోరు జారిందని చెప్పి ఉంటే కొంతవరకు అర్థం చేసుకునే అవకాశం ఉండేదని, కానీ చేసిన తప్పును సమర్థించుకునే విధంగా అంబటి రాంబాబు మాట్లాడటం అతని మనస్తత్వాన్ని వెల్లడిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన నాయకులు ఇలాంటి భాషను ఉపయోగించడం దురదృష్టకరమన్నారు. వైఎస్సార్సీపీకి చెందిన కొందరు నేతలు ఇటీవల కాలంలో అడ్డూ అదుపు లేకుండా మాట్లాడుతున్నారని, తమకు చట్టం, రాజ్యాంగం వర్తించనట్టుగా ప్రవర్తిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి పెరుగుతున్న ప్రతిష్టను దెబ్బతీసి పెట్టుబడులు రాకుండా చూడాలనే కుట్ర కూడా ఇందులో దాగి ఉందని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను అడ్డంగా నరుకుతామంటూ చేస్తున్న సవాళ్లను అడ్డుకోకుండా, వాటిని ప్రోత్సహించేలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం అత్యంత దారుణమని సి. రామచంద్రయ్య విమర్శించారు. గూండాలు, రౌడీలు, సంఘవిద్రోహక శక్తులతో రాజకీయ పార్టీని ఎక్కువకాలం నడపడం ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని స్పష్టం చేశారు.

## కోనసీమ జిల్లాలో మరోసారి గ్యాస్ లీక్



బిఆర్ అంబద్కర్ కోనసీమ్ : కోనసీమ జిల్లా మలికిపురం మండలంలో మరోసారి గ్యాస్ లీకేజీ కలకలం సృష్టించింది. మండల పరిధిలోని తూర్పుపాలెం గ్రామ సమీపంలో ఉన్న ఒక గ్యాస్ పైప్‌లైన్ నుండి అకస్మాత్తుగా లీకేజీ ప్రారంభమైంది. ఒక్కసారిగా గ్యాస్ వాసన రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ అధికారులు, సాంకేతిక సిబ్బంది రంగంలోకి దిగారు. లీకేజీ జరుగుతున్న ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ముందుజాగ్రత్త చర్యగా ఆ పైప్‌లైన్ ద్వారా సరఫరా అయ్యే గ్యాస్‌ను నిలిపివేసి, లీకేజీని అరికట్టేందుకు శ్రమిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు. కోనసీమ ప్రాంతంలో తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాతబడిన పైప్‌లైన్ల వల్లే తరచుగా లీకేజీలు జరుగుతున్నాయని, వీటిని శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. భారీ శబ్దంతో గ్యాస్ వెలువడటంతో పొలాల్లో పని చేసే కూలీలు, చుట్టుపక్కల నివాసితులు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడ్డట్లు సమాచారం. ప్రస్తుతానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పర్యవేక్షిస్తున్నారు. గ్యాస్ పూర్తిగా నిలిచిపోయే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మంటలు అంటించే పనులు చేయవద్దని సూచించారు. పూర్తిస్థాయిలో మరమ్మత్తులు పూర్తయిన తర్వాతే సరఫరాను పునరుద్ధరిస్తామని ఓఎన్జీసీ ప్రతినిధులు వెల్లడించారు.

## అమరావతి అభివృద్ధికి రూ.1128.91 కోట్లు

**● తెలుగు రాష్ట్రాల మీదుగా 3 హైస్పీడ్ కారిడార్ల ఏర్పాట్లు ● ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం**



న్యూఢిల్లీః కేంద్ర బడ్జెట్‌లో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి సంబంధించి పలు కీలక ప్రకటనలను చేశారు. .53.47 లక్షల కోట్లతో యూనియన్ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్లో భాగంగా యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ను తీసుకొచ్చినట్లు నిర్మల వెల్లడించారు. దేశ ఆర్థిక సుస్థిరత కోసం 6 కీలక రంగాల్లో సంస్కరణలు చేపడుతున్నట్లు నిర్మలా సీతారామన్పేర్కొన్నారు. ఛాంపియన్ ఎంఎస్ఎంఈలో కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రారంభిస్తా మని ప్రకటించారు. రూ.10వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయోఫార్మా శక్తి పథకం తీసుకొస్తామన్నారు. కేంద్ర బడ్జెట్ లో నిర్మలా సీతారామన్ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి స్పష్టత ఇచ్చారు. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో 3 కొత్త విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల మీదుగా 3 హైస్పీడ్ కారిడార్లను ప్రకటిస్తూ కేంద్రం ప్రకటన చేసింది. దేశంలో కొత్తగా 7 నగరాల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రకటించగా పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై కారిడార్లు తెలంగాణ మీదుగా వెళ్లనున్నాయి. వీటితో పాటు ముంబయి-పుణె, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగుడి, చెన్నై-బెంగళూరు మధ్య కూడా కొత్త కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్సభలో ప్రకటించారు. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం రూ.11.2 లక్షల కోట్లు కేటాయించగా ఈసారి స్వల్పంగా పెంచారు.

**రంగాల వారీగా కేటాయింపులు**

కాగా, ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటా మని నిర్మలా సీతారామన్ తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఏపీ, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ నెలకొల్పుతామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఏపీకి కేటాయింపుల పైనా స్పష్టత ఇచ్చారు. అమరావతి రాజధాని అభివృద్ధికి (ఏడీబీ నిధులు) రూ.1,128.91 కోట్లు ప్రతిపాదించారు. అదే విధంగా రాజధాని అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కోసం (జపాన్ నిధులు) రూ.432.09 కోట్లు.. ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు కేటాయింపులు చూపించారు. ఏపీ పట్టణ త్రాగు, మురుగు నీటిపారుదల నిర్వహణకు రూ.800 కోట్లు.. ఏపీలో ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు కేటాయింపులు చేసారు. ఏపీలో రహదారులు, వంతెనల పునర్నిర్మాణం కోసం రూ.350 కోట్లు కేటాయించారు. రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆర్థికంగా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఖనిజ వనరులు అధికంగా ఉన్న ఏపీ వంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని వెల్లడించారు. అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్) కోసం ఏపీతో పాటు తమిళనాడు, కేరళ, ఒడిశా రాష్ట్రాలలో ఖనిజాల కోసం ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'అరుదైన భూమి శాశ్వత అయస్కాంతాల పథకం 2025 నవంబర్ లో ప్రారంభించాం. మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, తయారీని ప్రోత్సహించడం కోసం ఖనిజ సంపన్న రాష్ట్రాలుగా పిలవబడుతున్న ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు కేంద్రం అండగా ఉంటుందని తెలియజేస్తున్నా' అని ఆదివారం బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి అన్నారు.

**చైనాకు చెక్ పెట్టేలా..**

ఫలితంగా అరుదైన ఖనిజ సంపద కోసం భారత్ సహా ప్రపంచ దేశాలు చైనాపై ఆధారపడుతూ వస్తున్నాయి. దీని నుంచి బయటపడేందుకు.. ఖనిజ సంపదను కలిగిన రాష్ట్రాలుగా పేరున్న ఆంధ్రప్రదేశ్ సహా తమిళనాడు, కేరళ, ఒడిశా నుంచి అరుదైన మినరల్స్ ను దేశ అవసరాలకు సమకూర్చుకోవాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2026-27 కేంద్ర బడ్జెట్ లక్ష్యాల్లో ఒకటిగా దీనిని చేర్చింది.

**బడ్జెట్లో ఏపీకి కేటాయింపులు :**

అమరావతి రాజధాని అభివృద్ధికి (ఏడీబీ నిధులు) రూ.1128.91 కోట్లు
అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కోసం (జపాన్ నిధులు) రూ.432.09 కోట్లు
ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు
ఏపీ పట్టణ తాగు, మురుగు నీటిపారుదల నిర్వహణకు రూ.800 కోట్లు
ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు
రహదారులు, వంతెనల పునర్‌నిర్మాణం కోసం రూ.350 కోట్లు




# ఆరెంజ్ ఎకానమీతో ఉపాధి

● ఉద్యోగాలు-సేవల ఆధారిత వృద్ధికి కొత్త ఇంజెన్
● యువతకి వెల్లువ ఉపాధి అవకాశాలు



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరెంజ్ ఎకానమీ గురించి తన బడ్జెట్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. తన మద్దతు ప్రకటించారు. ఉద్యోగాలు–సేవల ఆధారిత వృద్ధికి ఈ విభాగాన్ని కొత్త ఇంజిన్‌గా ప్రస్తావించారు. ఇంతకీ ఆరెంజ్ ఎకానమీ అంటే ఏమిటి? దీనిపై పలు సందర్భాల్లో ప్రధాని నరేంద్రమోదీ కూడా ప్రస్తావించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో కొత్త రంగానికి ప్రాణం పోశారు. అంతేకాదు తన మద్దతు కూడా ప్రకటించారు. ఇంతకీ ఆ రంగం ఏంటో తెలుసా? అదే ఆరెంజ్ ఎకానమీ. క్రియేటివిటీ, కళలు, వినోదాన్ని ఆధారంగా దేశంలో ఉద్యోగాలను క్రియేట్ చేయడాన్ని ఆమె పేర్కొన్నారు. యానిమేషన్, గేమింగ్ , విజువల్ ఎఫెక్ట్స్ వంటి రంగాల్లో భారత్‌ను అగ్రగామిగా తీర్చాలన్నది దీనివెనుక అసలు ఉద్దేశం.

వస్తువుల తయారీ, సేవల ద్వారా కాకుండా ఆలోచన ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆరెంజ్ ఎకానమీ. వ్యక్తి ఆలోచనలు, కళాత్మకత, మేథో సంపత్తి ద్వారా వచ్చే ఆదాయం అన్నమాట. అందులో యానిమేషన్, సంగీతం, సాఫ్ట్‌వేర్ డిజైనింగ్, కచేరీలు విభాగాలన్నమాట. నిర్మల తన బడ్జెట్‌లో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్ రంగాలకు చేయూత ఇస్తున్నట్లు ప్రకటన చేశారు.

**క్రియేటివిటీ రంగం.. యూత్‌కి ఉపాధి అవకాశాల వెల్లువ**

సృజనాత్మక రంగంలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ కాన్సెప్ట్‌ని తీసుకొచ్చారు విత్త మంత్రి. దేశ వ్యాప్తంగా 15 వేల సెకండరీ పాఠశాలు, 500 కాలేజీల్లో కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ– ఆధ్వర్యంలో వీటిని నిర్వహించనున్నారు.

2030 నాటికి యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో దాదాపు 20 లక్షల మంది నిపుణుల అవసరం ఉందని ప్రభుత్వం అంచనా. ఈ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి ఆయా రంగాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. లైవ్ మ్యూజిక్ కచేరీల వల్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రానుంది. అలాగే హోటళ్లు, రవాణా రంగాల్లో భారీ డిమాండ్ పెరుగుతుంది.

అమెరికా, బ్రిటన్ మాదిరిగా భారత్‌లో కూడా విదేశీ కళాకారుల ప్రదర్శనను ప్రోత్సహించేందుకు వీసా అనుమతులను సులభతరం చేయనుంది. భారీ కచేరీ నిర్వహించాలంటే నిర్వాహకులు రకరకాల అనుమతులు తీసుకోవాల్సి వస్తోంది. వాటిని సమాచార మంత్రిత్వ శాఖ ద్వారా సింగిల్ విండో విధానాన్ని తీసుకురావాలన్నది కేంద్రం నిర్ణయం.

దీనివల్ల ఈవెంట్ ఆర్గనైజర్లకు పనులు మరింత తేలిక కానుంది. ఎకనామిక్ సర్వేలో దీనికి గురించి ప్రధానంగా పేర్కొంది కేంద్రం. దేశ జీడీపీలో 0.5 నుంచి 7 శాతం వాటాను కలిగి ఉందని అంచనా వేసింది. భారత్‌లో యువత ఎక్కువగా ఉండడంతో ఈ రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా అటు అభివృద్ధి, ఇటు టూరిజానికి ఊతమిచ్చేలా భావిస్తోంది.

# చిన్న పరిశ్రమలకు పెద్ద భరోసా

● పెట్టుబడి కష్టాలకు చెక్ ● 'సెల్ఫ్ రిలయంట్ ఇండియా ఫండ్'కు రూ. 2వేల కోట్లు ● చిన్న తరహా పరిశ్రమలకు స్వర్ణయుగం



(సూర్య–పొలిటికల్ బ్యూరో) : కరోనా అనంతరం దేశం ఎదుర్కొన్న సంక్షోభాలలో చిన్న తరహా పరిశ్రమలు కూడా ఉన్నాయి. తాజాగా బడ్జెట్ లో కేంద్రం తీసుకొన్న నిర్ణయాలతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సువర్ణ యుగం రానున్నదని చెప్పవచ్చు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల బలోపేతానికి ఊతమిచ్చేలా కేటాయింపులు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) కోసం కేంద్ర బడ్జెట్ 2026–27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ప్రారంభించాలను కొనే యువతకు పెట్టుబడి సమస్య వెంటాడుతోంది. వీటికి చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంది. చిన్న వ్యాపారాలకు పెట్టుబడి కొరత లేకుండా చూడటం, పాత పారిశ్రామిక క్లస్టర్లకు పునర్జీవం పోయడమే లక్ష్యంగా భారీ నిధులను కేటాయించారు. దేశంలో చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య పెట్టుబడి. దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం రూ. 10వేల కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేసింది. ఈ నిధి ద్వారా అద్భుతమైన వృద్ధి సామర్థ్యం ఉన్న చిన్న సంస్థలకు ఈక్విటీ రూపంలో మద్దతు లభిస్తుంది. కేవలం లోన్లు ఇవ్వడమే కాకుండా, ఆ సంస్థలు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ఈ నిధి తోడ్పడుతుంది. ముఖ్యంగా ఎగుమతులు, ఉత్పాదకతపై దృష్టి పెట్టే సంస్థలకు ఇందులో ప్రాధాన్యత ఉంటుంది. ఈ క్రమంలోనే అతి చిన్న పరిశ్రమలకు భరోసా ఇచ్చేలా కేంద్రం చర్యలు తీసుకొంది. రూ. 2వేల కోట్ల అదనపు సాయం చేసేలా కేటాయింపులు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్న సూక్ష్మ పరిశ్రమలు (మైక్రో ఎంటర్ ప్రైజెస్ ) తరచుగా నిధుల నగదు కొరతను ఎదుర్కొంటుంటారు వీటిని ఆదుకోవడానికి ఇప్పటికే ఉన్న 'సెల్ఫ్ రిలయంట్ ఇండియా (ఎస్ఆర్ఐ) ఫండ్'కు రూ. 2వేల కోట్ల అదనపు నిధులను కేటాయించారు. క్రెడిట్ గ్యారంటీ పథకాలు ఉన్నప్పటికీ బ్యాంకుల నుంచి రుణాలు పొందని అతి చిన్న యూనిట్లకు ఈ నిధి నేరుగా ఊపిరి పోయనుంది. ఇదిలావుంటే 200 లెగసీ క్లస్టర్ల ఆధునీకరణ ఇండియాలో సాంప్రదాయకంగా వస్తున్న అనేక పారిశ్రామిక క్లస్టర్లు (ఉదాహరణకు: చేనేత, తోలు, కంచు పరిశ్రమలు) నేడు ఆధునిక సాంకేతికత లేక కునారిల్లుతున్నాయి. అటువంటి 200 పాత పారిశ్రామిక క్లస్టర్లను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. దీనివల్ల పాతబడిపోయిన యంత్రాల స్థానంలో కొత్త టెక్నాలజీ తీసుకురావడమే కాకుండా, స్థానికంగా లక్షలాది మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అదే సందర్భంలో డిజిటల్ విప్లవం ఎంఎస్ఎంఈలకు ఇచ్చే క్రెడిట్ గ్యారంటీ కవర్‌ను రూ. 10 కోట్ల వరకు పెంచారు. అంతేకాకుండా, సూక్ష్మ పరిశ్రమల కోసం ప్రత్యేక 'ముద్రా క్రెడిట్ కార్డ్స్'ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ద్వారా చిన్న వ్యాపారులు తమ అవసరాలకు అనుగుణంగా తక్కువ వడ్డీకే తక్షణ రుణాలు పొందే వెసులుబాటు కలుగుతుంది. సిడ్బీ (ఎస్ఐడీబీఐ) ద్వారా డిజిటల్ లెండింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం వల్ల రుణాలు పొందే సమయం గణనీయంగా తగ్గుతుంది.

**చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత**

చిన్న వ్యాపారులు ఎదుర్కొనే మరో ప్రధాన సమస్య చెల్లింపుల జాప్యం. దీనిని అరికట్టడానికి గవర్నమెంట్ ఈ–మార్కెట్‌ప్లేస్, ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ లను ఒకదానితో ఒకటి అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రభుత్వ శాఖల నుంచి ఎంఎస్ఎంఈలకు అందాల్సిన పేమెంట్స్ పారదర్శకంగా మరియు సకాలంలో అందుతాయి.

# జిల్లాకో బాలికల వసతి గృహం

● విద్యార్థి దశ నుంచే సృజనాత్మక రంగాలలో శిక్షణ ఇచ్చేలా భారీ ప్రాజెక్టు ● దేశవ్యాప్తంగా 15,000 సెకండరీ స్కూళ్లు, 500 కాలేజీలలో అత్యాధునిక ఏవిజిసి కంటెంట్ క్రియేటర్ ల్యాబ్స్' ఏర్పాటు ● నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదుపాయాలతో 5 వర్సిటీలు ● గత ఏడాదితో పోలిస్తే పాఠశాల విద్యాకు 7 శాతం అదనం






న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. గేమింగ్, కామిక్స్ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు నిర్ణయించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ పరిశ్రమలో 2030 నాటికి సుమారు 20 లక్షల మంది నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరం ఉందని అంచనా వేసిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విద్యార్థి దశ నుంచే వారికి శిక్షణ ఇచ్చేలా భారీ ప్రాజెక్టును ప్రకటించారు. ముంబైలోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్' సహకారంతో దేశవ్యాప్తంగా 15,000 సెకండరీ స్కూళ్లు, 500 కాలేజీలలో అత్యాధునిక ఏవిజిసి కంటెంట్ క్రియేటర్ ల్యాబ్స్' ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు యానిమేషన్, గ్రాఫిక్స్, గేమ్ డిజైనింగ్ వంటి సృజనాత్మక రంగాలలో ప్రయోగాత్మక శిక్షణ లభించనుంది. భారతదేశం కేవలం విదేశీ ప్రాజెక్టులకు సేవలు అందించడమే కాకుండా, సొంతంగా 'క్రియేట్ ఇన్ ఇండియా' బ్రాండ్‌తో ప్రపంచ స్థాయి కంటెంట్‌ను రూపొందించాలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. పెరుగుతున్న ఓటీటీ వినియోగం, గేమింగ్ పట్ల యువత మక్కువను దృష్టిలో ఉంచుకుని, ఈ రంగాన్ని ఒక ప్రధాన ఉపాధి వనరుగా మార్చడానికి ప్రభుత్వం ఈ భారీ పెట్టుబడి పెడుతోంది. ఇది భవిష్యత్తులో భారతీయ యువతను గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీలో అగ్రగామిగా నిలబెట్టనుందని కేంద్ర మంత్రి నిర్మలమ్మ ప్రకటించారు.

**50,000 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు**

రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 50,000 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ ల్యాబ్‌లు విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు శాస్త్రీయ ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.ప్రధాన పారిశ్రామిక, లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో ఉన్న ఐదు విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదుపాయాలతో పాటు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఉంటాయి.

**భారత్ నెట్ ప్రాజెక్ట్..**

మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి 'భారత్‌నెట్ ప్రాజెక్ట్' కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**ట్రెక్కింగ్ అభివృద్ధి:** అరకు లోయను దేశంలోని ప్రధాన ట్రెక్కింగ్ కేంద్రాల్లో ఒకటిగా అభివృద్ధి చేయాలని కేంద్రం ప్రకటించింది. పర్వత బాట్లను మరింత సురక్షితంగా, ప్రాకృతిక పరిరక్షణతో రూపొందిస్తారు. ఈ పరిష్కారంతో పర్యాటకులు, ప్రకృతి ప్రియులు భద్రతా మరియు అనుభవ పరంగా మెరుగైన సేవలు పొందగలుగుతారు.

**నైపుణ్య శిక్షణ:** దేశవ్యాప్తంగా సుమారు 10,000 మంది గైడ్‌లకు 12 వారాల హైబ్రిడ్ శిక్షణ అందిస్తారు. ఇది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సహకారంతో జరుగుతుంది. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు మరియు పర్యాటక రంగంలో నైపుణ్య అభివృద్ధి అందిస్తుంది.

**డ్జిటల్ డాక్యుమెంటేషన్స్** దేశంలోని చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను డిజిటల్ రూపంలో రికార్డ్ చేయడానికి నేషనల్ డెస్టినేషన్ డిజిటల్ నాలెడ్జ్ గ్రిడ్ ద్వారా ప్రత్యేక కార్యాచరణ చేపడతారు. స్థానిక పరిశోధకులు, చరిత్రకారులు, కంటెంట్ సృష్టికర్తలకు ఉపాధి అవకాశాలు వస్తాయి.



## విద్యా పథకాలకు అధిక నిధులు..



విద్యకు సంబంధించిన పథకాలకు గతంతో పోలిస్తే ఈ బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించారు. సమగ్ర శిక్షా అభియాన్ కు అదనంగా రూ.3,750 కోట్లు కేటాయించారు. మధ్యాహ్న భోజనం అందించే పీఎం పోషన్ పథకానికి రూ.32 కోట్లు అదనంగా ఇవ్వగా.. పీఎం శ్రీ పాఠశాలలకు అనదంగా రూ.1,450 కోట్లు కేటాయించారు. పాఠశాల విద్యకు కేటాయించిన మొత్తం రూ.78,572 కోట్లలో రూ.63,089 కోట్లు వివిధ ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేయనున్నారు. మిగిలిన రూ.15,483 కోట్లు జీతాలు, పరిపాలనా ఖర్చులు వంటి పథకంయేతర ఖర్చుల కోసం వెచ్చించనున్నారు.



## పర్యాటక రంగం



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2026–2027 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా దేశంలో పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు ప్రకటించారు. విద్యారంగం, పరిశ్రమలు మరియు ప్రభుత్వం మధ్య అంతరాన్ని తగ్గించడానికి పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రదేశాల్లో నైపుణ్యాలు కలిగిన గైడ్ ల సంఖ్యను పెంచుతామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ట్రెక్కింగ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అదే విధంగా తాబేలు పార్కులు, పక్షుల పార్కులను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలోని 15 పురావస్తు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇక కేంద్రం బడ్జెట్ 2026లో పర్యాటక రంగానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ... దేశంలో 20 ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి కేంద్రంగా గుర్తించి ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయకు కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపింది. అరకు లోయ ట్రెక్కింగ్, ఎకో–టూరిజం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలకు కేంద్రంగా మారనుంది. దీంతో పాటుగా రాష్ట్రంలోని పులికాట్‌లో పక్షులను వీక్షించేందుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నట్లు ప్రకటించింది.దేశవ్యాప్తంగా టూరిజం రంగానికి ప్రత్యేక దృష్టి ఇచ్చిన కేంద్రం, 20 ప్రముఖ టూరిజం ప్రాంతాలను అభివృద్ధి కేంద్రాలుగా గుర్తించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడింది. దేశంలోని అరకు ప్రాంతాన్ని ట్రెక్కింగ్ అభివృద్ధి కేంద్రంగా గుర్తిస్తూ, కొత్త ట్రైల్స్ కూడా ప్రకటించబడ్డాయి. తాబేలు ట్రైల్, బర్డ్ వాచింగ్ ట్రైల్, 15 పురావస్తు ప్రదేశాలు ఈ కార్యక్రమానికి భాగం. కేంద్రం ఈ ట్రైల్స్ ద్వారా దేశంలోని పర్యాటకులను ఆకర్షించనుంది.

## పాఠశాల విద్యకు పెద్దపీట



విద్యారంగానికి సంబంధించిన బడ్జెట్‌లో ఎక్కువ భాగం పాఠశాల విద్యకే ఆర్థికమంత్రి మంత్రి నిర్మలా సీతారామన్ కేటాయించారు. పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖకు ఏకంగా రూ. 78,572 కోట్లు కేటాయించారు. ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి. గత ఏడాదితో పోలిస్తే పాఠశాల విద్యాకు 7 శాతం మేర అంటే రూ.5,074 కోట్లు అదనంగా కేంద్రం నిధులు కేటాయించింది. ఈ నిధులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దోహదం చేస్తాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధీమా వ్యక్తం చేశారు.

# వికసిత భారతావని లక్ష్యం

● మేక్ ఇన్ ఇండియాకు పెద్ద పీట ● సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ. 40 వేల కోట్లు ● కంటెయినర్ల తయారీ కోసం రూ.10 వేల కోట్లు ● టెక్స్‌టైల్స్ రంగం బలోపేతానికి ఐదు సూత్రాల ప్రణాళిక ● చైనా, బంగ్లాదేశ్‌ల ఆధిపత్యానికి గండికొట్టేలా చర్యలు



(సూర్య పొలిటికల్ బ్యూరో) : అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాల నేపథ్యంలో దిగుమతుల నుంచి భారత దేశం భరిస్తున్న భారాన్ని తగ్గించేందుకు తాజా కేంద్రం కీలక చర్యలు తీసుకొంటోంది. దిగుమతులపై ఆధారపడని భారతదేశం ఏర్పాటు చేసే దిశగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026–27 ఏడాదికి సంబంధించిన బడ్జెట్ లో కీలక కేటాయింపులు చేశారు. స్వదేశీ ఉత్పులకు ప్రాధాన్యత పెంచేలా మేకిన్ ఇండియాను బలోపేతం చేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. తాజా బడ్జెట్‌లో సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ. 40 వేల కోట్లు కోట్లు కేటాయించి, కంటైనర్ల తయారీకి రూ.10 వేల కోట్లతో ఓ కొత్త పథకాన్ని ప్రకటించారు. దేశీయంగా షిప్పింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీని ప్రోత్సహించడం దీని లక్ష్యం. అలాగే, టెక్స్‌టైల్ రంగం కోసం ఐదు సూత్రాల ప్రణాళికను కూడా ఆమె ప్రకటించారు, ఇది డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య విధానాల నేపథ్యంలో దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2026 27లో రూ.10 వేల కోట్లతో కంటెయినర్ల తయారీ కోసం కొత్త పథకం ప్రకటించారు. కంటెయినర్ల తయారీలో భారత్‌ను ప్రపంచంలోనే బలమైన పరిశ్రమగా నిలిపేందుకు సహాయపడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అంతేకాదు, దేశంలో నిర్మాణ, మౌలికవసతుల పరికరాల తయారీకి కూడా తోడ్పడుతుంది. మెట్రో ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణంలో సొరంగాలు తవ్వకాలకు ఉపయోగించే అధునాతన యంత్రాలు, అలాగే ఎత్తైన భవనాలలో ఉపయోగించే లిఫ్టులు ఈ పథకంలో ఉన్నాయి. దేశీయంగా షిప్పింగ్ కంటెయినర్ల తయారీకి మద్దతు సహా షిప్పింగ్, మారిటైమ్ సామర్థ్యాన్ని ప్రోత్సహించే ప్రణాళిక దిశగా కేంద్రం పనిచేస్తున్నట్టు ఇటీవల మీడియా నివేదికలు వెలువడ్డాయి. నివేదిక ప్రకారం, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ కంటైనర్ల తయారీ కోసం ఒక సహాయక కార్యక్రమంపై చర్చలను ప్రారంభించింది. కొత్త ఉత్పత్తి మార్గాలను ఏర్పాటు, ఇప్పటికే ఉన్న ఫ్యాక్టరీలను విస్తరించడానికి కంపెనీలకు సహాయం చేయడమే దీని లక్ష్యం. తద్వారా దేశీయంగా ఈ రంగం సామర్థ్యం, పెట్టుబడులకు ప్రోత్సహం లభిస్తుంది. ఇదిలావుంటే ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌లో చైనాదే పూర్తి అధిపత్యం. భారత్ ఏడాదికి 30 వేల కంటెయినర్ల ఉత్పత్తి చేస్తుంటే. చైనా దాదాపు 50 లక్షలు ఉత్పత్తి చేస్తుంది.

తాజా ప్రతిపాదిత పథకం భారత్, చైనాల మధ్య ఈ అంతరాన్ని తగ్గించి, ప్రపంచ కంటెయినర్ తయారీలో కీలక పాత్ర పోషించనుంది. ఏడాదికి ఆరు లక్షల కంటెయినర్లు తయారీ చేయాలంటే రూ.12 వేల కోట్ల అవసరమవుతాయని ఇటీవల అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే కంటెయినర్ల తయారీ కోసం రూ.10 వేల కోట్లను తాజా బడ్జెట్ లో కేంద్రం కేటాయించింది.ఇక, టెక్స్‌టైల్ రంగం కోసం ఐదు సూత్రాల ప్రణాళికను కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ట్రంప్ 50 శాతం సుంకాలతో ప్రపంచ వస్త్ర వాణిజ్యం ప్రభావితమైన నేపథ్యంలో తాజాగా బడ్జెట్ లో కేంద్రం చేసిన ప్రకటన టెక్స్ టైల్ రంగానికి ఊతమిచ్చేలా కనిపిస్తోంది. మారుతున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాల నేపథ్యంలో దేశీయ సాంప్రదాయ ఉత్పాదక పరిశ్రమలలో ఒకదానికి మద్దతు ఇవ్వడంలో తాజాగా బడ్జెట్ లో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం తోడ్పాటునిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. చారిత్రాత్మకంగా టెక్స్‌టైల్ రంగం భారత ఉత్పాదకతలో ఒక కీలకమైన భాగంగా ఉంది. ఉపాధి కల్పన, ఎగుమతి ఆదాయాల పెంపునకు గణనీయంగా దోహదపడుతోంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో సహాయక పథకాలను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం, ఆర్థిక స్థిరత్వం, వృద్ధి వేగాన్ని కొనసాగించడంలో ఈ రంగానికి ఉన్న వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. అలాగే ప్రపంచంలో చైనా తర్వాత టెక్స్‌టైల్ ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌లో ప్రస్తుత అస్థిర పరిస్థితులు నెలకున్నాయి. ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి టెక్స్ టైల్ పరిశ్రమ ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అంతేకాదు, కొందరు భారత్ నుంచి వస్తున్న నూలుపై సుంకం లేని దిగుమతి సదుపాయాన్ని రద్దు చేయాలని ఓ వర్గం డిమాండ్ చేస్తుంది.

భారత్ నుంచి నూలు దిగుమతులపై సుంకాలు విధించాలని, లేకుంటే ఫిబ్రవరి 1 నుంచి ఫ్యాక్టరీలను మూసేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నుంచి భారత్ పట్ల బంగ్లాదేశ్‌లో వ్యతిరేకత పెరుగుతూ ఉంది. ఈ నేపథ్యంలో టెక్స్‌టైల్ రంగాన్ని మరింత బలోపేతం చేసి, బంగ్లాదేశ్‌కు చెక్ పెట్టేందుకు కేంద్రం ప్రకటించిన ఈ ఐదు సూత్రాల ప్రణాళిక ఉపయోగపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలావుంటే దేశంలో సెమీకండక్టర్ రంగాన్ని పటిష్టం చేసేందుకు నిర్మల సీతారామన్ కీలక ప్రతిపాదనలను ప్రకటించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) 2.0 ను ప్రారంభించినట్లు వెల్లడించారు. తొలి దశ విజయవంతమైన నేపథ్యంలో ఇక దేశీయ సెమీకండక్టర్ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ మిషన్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. దీనివల్ల చిప్, సెమీకండక్టర్లను చైనా సహా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం తగ్గుతుంది. దీన్ని– సెమీకండక్టర్ పరికరాలు, ఉత్పత్తి నుండి స్వదేశీ ఐపీ డిజైన్‌తో పాటు 45 కీలక సప్లై చైన్ ల వరకు విస్తరిస్తామని, ప్రపంచ చిప్ కొరత మధ్య నిఖార్సయిన ఆత్మనిర్భరతను సాధించాలని ప్రణాళికలు రూపొందించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

# ఎన్నికల బడ్జెట్ బెంగాల్, తమిళనాడుకు వరాల జల్లు

● డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, హై-స్పీడ్ కారిడార్లు ● రాబోయే ఐదేళ్లలో 20 జాతీయ జలమార్గాలు




(సూర్య–పొలిటికల్ బ్యూరో) : త్వరలో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేంద్రం ఆయా రాష్ట్రాలకు బడ్జెట్ లో వరాలు కురిపించింది. కేంద్ర బడ్జెట్‌లో మరో రెండు నెలల్లో ఎన్నికల జరగనున్న పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు భారీ కేటాయింపులు జరిగాయి. దంకుని–సూరత్ మధ్య కొత్త ఫ్రైట్ కారిడార్, 20 కొత్త జాతీయ జలమార్గాలు, రేర్ ఎర్త్స్ కారిడార్ పథకంలో కేరళ, తమిళనాడు చేరిక వంటి కీలక ప్రకటనలు వెలువడ్డాయి. మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.2 లక్షల కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌ను అనుసంధానిస్తూ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు రానున్నాయి. ఆదివారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026 27 వార్షిక బడ్జెట్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ్ బెంగాల్ , తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు చేశారు. బెంగాల్‌లోని దంకునితో గుజరాత్‌లోని సూరత్‌ను అనుసంధానం చేసే కొత్త డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌ను ప్రకటించారు. ఈ కారిడార్ ద్వారా పశ్చిమ తీరాన్ని తూర్పు తీరంతో అనుసంధానం చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా ముఖ్యంగా గుజరాత్‌లోని పారిశ్రామిక కేంద్రాలకు, తూర్పు ప్రాంతానికి మధ్య వస్తువుల రవాణా విధానాన్ని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో రెండు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు ఉండగా.. తూర్పు కారిడార్ లూధియానా (పంజాబ్) నుంచి దంకుని (బెంగాల్), పశ్చిమాన దాద్రి నుంచి ముంబయి సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ వరకు ఉంది. కొత్తగా ప్రకటించిన కారిడార్ ఈ రెండు మార్గాల మధ్య వారధిగా పనిచేస్తుంది. ఇది పూర్తయిన తర్వాత, ఉత్తర, మధ్య భారతదేశం అంతటా నిరంతర సరుకు రవాణా వెన్నెముకగా నిలుస్తుంది. సుదూర సరుకు రవాణాను మరింత వేగవంతం, సమర్థవంతంగా చేస్తుంది.

మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధిపై ప్రభుత్వం అధికంగా దృష్టి సారిస్తున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. ఇది జాతీయ లాజిస్టిక్స్ విధానానికి అనుగుణంగా ఉంది, లాజిస్టిక్స్ వ్యయాలను ప్రస్తుత జీడీపీలో 14--16 శాతం నుంచి ఒక్క శాతానికి తగ్గించడమే దీని లక్ష్యం. సరుకు రవాణా కారిడార్లతో పాటు వచ్చే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇవి వస్తువుల రవాణాకు మరింత పరిశుభ్రమైన, సుస్థిరమైన మార్గాలను ప్రోత్సహించనున్నాయి. అలాగే, కేరళ, తమిళనాడు రాష్ట్రాలను రేర్ ఎర్త్స్ కారిడార్ పథకంలో చేర్చారు. ఈ పథకం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిశాలో అమలు చేయనున్నారు.

వీటితో పాటు కొత్తగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రయాణికులకు పరిశుభ్రమైన, వేగవంతమైన రవాణా సౌకర్యాలను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.2 లక్షల కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్‌ను అనుసంధానం చేసేలా ఉండటం విశేషం. ఎన్నికల జరగనున్న తమిళనాడుకు రెండు, బెంగాల్‌కు ఒకటి ఇందులో ఉన్నాయి. ముంబయి– పుణె, హైదరాబాద్– బెంగళూరు, పుణె– హైదరాబాద్, హైదరాబాద్– చెన్నై, చెన్నై– బెంగళూరు, ఢిల్లీ– వారణాసి, వారణాసి– సిలిగురి ఇ:దులో ఉన్నాయి. ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్ ప్రాజెక్టులు రానున్నాయి.




# వికసిత్ భారత్‌కి రోడ్‌మ్యాప్

● బడ్జెట్‌పై ప్రధాని మోడీ వ్యాఖ్యలు ● 140కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబం ● రైతులు, యువత, మహిళలు సంక్షేమానికి కొత్త అవకాశాలు ● లోకల్ టు గ్లోబల్ స్థాయికి ఎదిగేలా మౌలిక వసతుల కల్పనకు ఊతం



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్-2026 భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ గా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ రూపొందించామని అన్నారు. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ఈ బడ్జెట్ ప్రతిబింబించిందని చెప్పారు. ఈ బడ్జెట్ లో ఆత్మనిర్భర్ భారత్ కు కేటాయింపులు ఉన్నాయన్నారు. చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ప్రశంసించారు. మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్ లో మరింత ఊతమిచ్చామని భారత్ లోకల్ టు గ్లోబల్ స్థాయికి ఎదిగిందన్నారు. యువశక్తిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉందని, యువతకు గేమింగ్, టూరిజం, క్రీడా సౌకర్యాలు కల్పించబోతున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనం చేస్తుందని, ఇది చరిత్రాత్మక బడ్జెట్ అని కొనియాడారు. "బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశారు. 2047 మిషన్ లక్ష్యాల అనుగుణంగా ఈ బడ్జెట్ ఉంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది" అని చెప్పారు.

**డేటా సెంటర్ హబ్ గా భారత్ :** వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి ఈ బడ్జెట్ తోడ్పాటుగా ఉంటుందని సంస్కరణలకు బడ్జెట్ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని చెప్పారు. భారత్‌ను డేటా సెంటర్గా మార్చేందుకు ట్యాక్స్ హాలీడే ప్రకటించామన్నారు. ఈ నిర్ణయం భారత్ ను డేటా సెంటర్ హబ్ గా మారుస్తుందని, ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్ నారీశక్తిని ప్రతిబింబిస్తుందని 9 సార్లు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పారన్నారు. ఈసారి ఈశాన్య ప్రాంతాల పర్యటకంపై దృష్టి సారించామన్నారు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, అభివృద్ధి, ఉపాధి, ఇన్నోవేషన్ మరియు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు దోహదపడుతుందని ప్రధాని పేర్కొన్నారు.

సామాన్య ప్రజలు, రైతులు, యువత, మహిళలు మరియు మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి ఈ బడ్జెట్ కొత్త అవకాశాలు తీసుకువస్తుందనిమని మోదీ తెలిపారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ (రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ కొనియాడారు.

## దిశా నిర్దేశంలేని కేంద్ర బడ్జెట్

**ధ్వజమెత్తిన మమతా బెనర్జీ**



కోల్‌కతా: 2026-27 కేంద్ర బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగం తర్వాత, ఢిల్లీకి బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. పెద్ద పెద్ద మాటలు చెప్పడమే తప్ప, సామాన్య ప్రజలకు ఈ బడ్జెట్‌లో ఒరిగిందేమీలేదని, ఇది ప్రజా వ్యతిరేకమైందనీ పేర్కొన్నారు. ప్రధానంగా బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆమె ధ్వజమెత్తారు. లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ఆమె విమర్శలు గుప్పించారు. "ఇది యాంటీ యూత్, యాంటీ పూర్, యాంటీ బీసీ ఎస్టీ, మైనార్టీ, మహిళా వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యా వ్యతిరేక" అని బడ్జెట్ అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మండి పడ్డారు. ఈ బడ్జెట్‌ను అలాగే ఎలాంటి దూరదృష్టిలేని దిశానిర్దేశం లేనిదని, వ్యాఖ్యానించారు. ఇది మొత్తంగా అబద్ధాల పుట్ట అన్నారు. పన్నులను రాష్ట్రాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న కేంద్రం, తామేదో ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటోందని మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థను, రాజ్యాంగ నిర్మాణాన్ని, స్వతంత్ర సంస్థలను కేంద్రం నాశనం చేస్తున్న కేంద్రానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదంటూ ఘాటుగా విమర్శించారు.

### తగ్గనున్న ఆర్థిక లోటు

# పెరగనున్న మూలధన వ్యయం!

● బడ్జెట్‌లో నిర్మల కీలక ప్రకటనలు ● బడ్జెట్ తర్వాత విద్యార్థులతో మంత్రి నిర్మల భేటీ



న్యూఢిల్లీః ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక లోటుపై కీలక ప్రకటన చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటు లక్ష్యాన్ని 4.3 శాతంగా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. 2022 ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక లోటును తగ్గిస్తున్నామని వెల్లడించారు. ద్రవ్యలోటును 4.5 శాతం కంటే తక్కువకు తగ్గిస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చిందని వివరించారు. ఇది ఆర్థిక క్రమశిక్షణపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తుందని స్పష్టంగా చూపిస్తుంది. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా ఆమె రికార్డు సృష్టించడమే కాకుండా 75 ఏళ్ల సంప్రదాయానికి భిన్నంగా ఆదివారం నాడు బడ్జెట్ ప్రసంగం చేయడం విశేషం. రూ.53.47 లక్షల కోట్ల వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్ మంత్రి ప్రకటనలు కీలకంగా కింది విధంగా ఉన్నాయి.

**ఆదాయపు పన్ను**

పన్ను చెల్లింపుదారులకు సంబంధించి ఈసారి పన్ను శ్లాబుల్లో పెద్దగా మార్పులు చేయనప్పటికీ సరళీకరణపై దృష్టి సారించారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025ను ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఐటీ రిటర్నులను సవరించుకునే గడువును డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగించారు. మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ఇచ్చే పరిహారంపై వచ్చే వడ్డీకి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపునిచ్చారు. విదేశీ విద్య, వైద్యం, టూర్ ప్యాకేజీలపై 'ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్' (టీసీఎస్)ను 5% నుంచి 2%కి తగ్గించారు.

**మౌలిక సదుపాయాలు, రవాణా**

దేశాభివృద్ధికి ఇంజిన్లుగా భావించే మౌలిక సదుపాయాల కల్పనకు రికార్డు స్థాయిలో రూ.12.2 లక్షల కోట్లు కేటాయించారు. మెట్రో నగరాలను అనుసంధానిస్తూ 7 కొత్త హై-స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారు. కొత్తగా 20 జాతీయ జల మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. అత్యధికంగా రవాణా రంగానికి రూ.5.98 లక్షల కోట్లను కేటాయించారు.

**సాంకేతికత, పరిశ్రమలు**

భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సెమీకండక్టర్ మిషన్ 2.0లో భాగంగా చిప్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.40,000 కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా సహా 5 రాష్ట్రాల్లో అరుదైన ఖనిజాల వెలికితీత కోసం ప్రత్యేక కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. ఎంఎస్ఎంఈ గ్రోత్ ఫండ్: చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం రూ.10,000 కోట్ల నిధిని ప్రకటించారు.

**ఆరోగ్య, రక్షణ రంగాలు**

క్యాన్సర్ మందులు: 17 రకాల క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా ఎత్తివేశారు. దీనివల్ల ప్రాణరక్షక మందులు చౌకగా లభించనున్నాయి. దేశ భద్రత కోసం రక్షణ రంగానికి రూ.5.94 లక్షల కోట్లను కేటాయించారు.

**ద్రవ్యలోటు 4.4 శాతంగా అంచనా**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26కి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక లోటును 4.4 శాతంగా అంచనా వేసింది. కొత్త ఆర్థిక ప్రూడెన్స్ పాలసీ ప్రకారం, 2026-27 ఆర్థిక సంవత్సరంలో దీనిని 4.3 శాతానికి తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా, ప్రభుత్వం తన ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని, ఖర్చు, రుణాలను సమతుల్యం చేయడంపై నిరంతరం దృష్టి సారిస్తోందని అన్నారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును తగ్గించుకున్నప్పుడు, మార్కెట్ నుంచి తక్కువ అప్పులు తీసుకోవలసి ఉంటుంది. ఇది ప్రభుత్వ రుణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆర్థిక సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తక్కువ ఆర్థిక లోటు నేరుగా ప్రభుత్వంపై తక్కువ ఆర్థిక ఒత్తిడికి దారితీస్తుంది, వ్యక్తుల నుంచి కంపెనీల వరకు అందరికీ రుణ ఉపశమనం అందిస్తుంది.

**మూలధన వ్యయం లక్ష్యం పెంపు :** కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయ లక్ష్యాన్ని ప్రస్తుత సంవత్సరంలో ?11.2 లక్షల కోట్ల నుంచి ?12.2 లక్షల కోట్లకు పెంచినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా నగరాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాల రంగానికి రిస్క్ గ్యారెంటీ నిధిని ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు.

**బడ్జెట్ తర్వాత విద్యార్థులతో మంత్రి నిర్మల భేటీ**

కేంద్ర బడ్జెట్ తయారీ విధి విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 30 మంది విద్యార్థులకు అవకాశం కల్పించింది. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి మొత్తం 30 మందిని ఎంపిక చేసింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈ రోజు లోక్ సభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగాన్ని వారు ప్రత్యక్షంగా వినే అవకాశం కల్పించారు. లోక్ సభ గ్యాలరీలో కూర్చుని ప్రసంగం వినే అవకాశం వారికి కల్పించినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

బడ్జెట్ ప్రసంగం తర్వాత విద్యార్థులకు కర్తవ్య భవన్ లోని ఆర్థిక మంత్రిత్వ శాఖను సందర్శించే అవకాశం కల్పించినట్లు వివరించాయి. ఆర్థిక శాఖ పనితీరు, విధాన రూపకల్పన ప్రక్రియలు, అత్యున్నత స్థాయిల్లో ఆర్థిక నిర్ణయాలు ఎలా రూపొందిస్తారు, అమలు చేస్తారు అనే విషయాలను ఆ విద్యార్థులు తెలుసుకోనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులతో సమావేశమై.. బడ్జెట్ పై వారి అభిప్రాయాలను, సూచనలను తెలుసుకుంటారని సమాచారం.

## సమస్యలు చక్కదిద్దే ప్రయత్నం ఏదీ?

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మండిపాటు**



న్యూఢిల్లీ : కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ దారి తప్పిందని విమర్శించారు. యూపీఏ హయాంలో 7.5%గా ఉన్నఉత్పాదకత వృద్ధి ఇప్పుడు 3.5%కి పతనమైందని మండిపడ్డా రు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92కి దిగజారిందని గుర్తుచేశారు. పెరుగుతున్న ఆర్థిక గందరగోళంపై కేంద్రానికి పట్టింపు లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సమస్యలు చక్కదిద్దే దిశగా ఒక్క గట్టి ప్రయత్నం కూడా లేదని మల్లికార్జున ఖర్గే సీరియస్ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ఫ్రీ ఫాల్‌లో ఉన్న ఆర్థిక సూచికలకు నిజమైన పరిష్కారాలు అందిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. గడిచిన 12 ఏళ్లుగా బీజేపీనే అధికారంలో ఉందని, ఇకపై లెగసీ సాకుతో తప్పించుకోలేదని ఖర్గే అన్నారు. ఎన్డీయే సర్కారే ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని, యూపీఏ పాలనలో తయారీ రంగం వృద్ధి 7.4% ఉండగా, ఎన్‌డీఏ పాలనలో 3.54%కి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# ఏపీకి కేటాయింపులు భేష్

**నిర్మలమ్మ బడ్జెట్‌పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసలు**



దిల్లీ: వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తూ ప్రకటన విడుదల చేశారు. విదేశీ యాత్రలపై పన్ను తగ్గింపు.. పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గించడంతో పాటు, శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కోలుకునేలా తోడ్పాటు అందివ్వడం శుభపరిణామం అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్థిరమైన ఆర్థిక విధానంతో పాటు పెట్టుబడులు, సంస్కరణలపై బలమైన దృష్టి పెట్టడం ద్వారా, భారతదేశానికి మరింత ప్రగతిని, సుస్థిర అభివృద్ధిని తీసుకురాగలిగిందని రామ్మోహన్ నాయుడు అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం సామాన్యులను మరింత ఆకట్టుకుందని తెలిపారు. ఏడు నగరాల మధ్య హై స్పీడ్ కారిడార్లు, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివ్వడం.. ఇలా ప్రతీ అంశం ప్రగతిని సూచిస్తోందని అన్నారు. ప్రస్తుత ప్రపంచ అస్థిరతల నడుమ కూడా ప్రభుత్వం బలమైన, స్థిరమైన ఆర్థిక విధానాన్ని పాటిస్తోందని.. 2026-27కి కేంద్ర పెట్టుబడులను గతంలో కంటే అధికంగా రూ.12.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం తన విజన్‌ను స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

ఈ పెట్టుబడులు తన శాఖ పరిధిలోని పౌర విమానయానం, విమానాశ్రయాలతో పాటు రైల్వేలు, రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్, పట్టణ మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌లపై ఉన్నాయని అన్నారు. ఇది ఉపాధి, పెట్టుబడులు, పెట్టుబడిదారుల విశ్వాసానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం గొప్ప ఆలోచన అని అన్న రామ్మోహన్ నాయుడు.. బాలికా విద్య మరింత ఉన్నతంగా ప్రకాశిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తూ నిర్మలమ్మ పద్దులు ఉండటం, అందులో ఆంధ్రప్రదేశ్‌కు సైతం సింహభాగం కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరికి తోడ్పాటు అందించే విధంగా కొబ్బరి ప్రోత్సాహక పథకం.. ఉద్దాన ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీడి పంటకు సైతం తోడ్పాటు అందించే విధంగా కేటాయింపులు ఉండటం శుభపరిణామం అన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై ఏపీలో సంబరాలు



విజయవాడ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పై ఆంధ్ర ప్రదేశ్ బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బడ్జెట్ వీక్షణ అనంతరం బిజెపి శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ మాట్లాడుతూ కొత్తగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రకటించింది హైదరాబాద్-పుణె, హైదరాబాద్- బెంగళూరు మధ్య కారిడార్లు హైదరాబాద్-చెన్నై, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగుడి కారిడార్లు కొత్తగా హైటెక్ టూల్ రూమ్స్ ఏర్పాటు చేస్తోందన్నారు. పరిశ్రమలు-విద్యాసంస్థలకు అనుసంధానం దేశంలో మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తుందని దిలీప్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, రవీంద్ర రెడ్డి, చైతన్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్

● బడ్జెట్‌పై పార్లమెంట్ వేదికగా స్పందిస్తానన్న రాహుల్ గాంధీ ● బడ్జెట్ నిస్సారంగా ఉందని కాంగ్రెస్ విమర్శలు



న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్ అని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు. 'యువతకు ఉద్యోగాలు లేవు, కుంగుతున్న తయారీ రంగం, పెట్టుబడులను వెనక్కు తీసుకుంటున్న ఇన్వెస్టర్లు, సంక్షోభంలో రైతాంగం, అంతర్జాతీయ సంక్షోభాలతో ఎదురవుతున్న ముప్పు.. వీటన్నిటినీ బడ్జెట్‌లో పట్టించుకోలేదు. ఇది తప్పులు సరిదిద్దుకోలేని బడ్జెట్, దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్' అని ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు.

అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బడ్జెట్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది. బడ్జెట్ నిస్సారంగా ఉందని కామెంట్ చేసింది. 'బడ్జెట్ మొత్తాన్ని ఇంకా చదవాల్సి ఉన్నప్పటికీ 90 నిమిషాల బడ్జెట్ ప్రసంగాన్ని గమనిస్తే ఇది అంచనాలను అసలేమాత్రం అందుకోలేదనే చెప్పాలి. పూర్తి నిస్సారంగా ఉంది. బడ్జెట్‌లో పారదర్శకత లోపించింది.

ముఖ్య పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు' అని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించారు. అంతకుముందు, మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగిస్తూ బడ్జెట్‌ను సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించారు.

ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతలన్నిటినీ నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ దేశం ఆర్థిక క్రమశిక్షణతో సుస్థిరాభివృద్ధి బాటలో సాగుతోందని అన్నారు.

### సండే మూడ్..

## మార్కెట్ రెండూ నాశనం

**నిర్మలమ్మ బడ్జెట్‌పై సోషల్ మీడియాలో విమర్శలు**



న్యూఢిల్లీః ఎప్పుడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం ఈసారి ఆదివారం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇక ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ కారణంగా మార్కెట్ కూడా సండే ఓపెన్ కావాల్సి వచ్చింది. ఇక బడ్జెట్‌లో ఏవైనా మెరుపులు ఉన్నాయంటే అది లేదు. పేదోడికి.. సామాన్యుడికి ఊరట కలిగించే ప్రకటనలు ఏవీ రాలేదు. ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకైనా తాయిలాలు ఉంటాయనుకుంటే అది లేదు. మరోవైపు స్టాక్ మార్కెట్ అయినా లాభాల్లో దూసుకెళ్లిందా? అంటే అది లేదు. పెట్టుబడిదారులకు బడ్జెట్ ఏ మాత్రం రుచించలేదు. దీంతో 8 లక్షల కోట్లకు పైగా సంపద ఆవిరైపోయింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వం పంచ్‌లు పేలుతున్నాయి. నిర్మలమ్మ బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. సండే మూడ్‌ను.. మార్కెట్‌ను రెండూ నాశనం చేశారంటూ ధ్వజమెత్తుతున్నారు. మధ్యతరగతి ప్రజల దుస్థితిపై ఫన్నీ మీమ్స్ పేలుతున్నాయి. మధ్యతరగతి వారికి సెలవు లేదు.. బడ్జెట్ లేదు.. ఆదివారం సమయం వృథా అయిందని మరొకరు విమర్శించారు. నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2026-27 ప్రకటించారు. పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించకుండా ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 53.5 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ.35,33,150 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లు రూ.18,14,165 కోట్లు ఉండబోతున్నట్లు తెలిపారు. పన్ను వసూళ్లు రూ.28,66,922 కోట్లు, పన్నేతర వసూళ్లు రూ.6,66,228 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం ఆదాయం రూ.53,47,315 కోట్లుగా అంచనా వేశారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి

**నిందితులపై కఠిన చర్యలకు సీఎం రేవంత్ ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**తొమ్మిది రోజులు మృత్యువుతో పోరాటం**

నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందారు. దాదాపు తొమ్మిది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన సౌమ్య.. శనివారం రాత్రి మరణించారు. జనవరి 23న రాత్రి మాధవనగర్ వద్ద సౌమ్యను గంజాయి ముఠా కారుతో ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ సౌమ్యను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడటంతో ఒక కిడ్నీ, ప్లీహం తొలగించారు నిమ్స్ వైద్యులు. అయితే చికిత్స పొందతూ పరిస్థితి విషమించడంతో సౌమ్య మృతి చెందారు. సౌమ్య మృతితో ఆమె స్వగ్రామం మోస్రలో విషాద ఛాయలు అలముకున్నాయి. సాయంత్రానికి సౌమ్య మృతదేహం స్వగ్రామానికి చేరనుంది. సౌమ్య తల్లిదండ్రులు గాజుల సాయిలు, చంద్రకళలు వారాంతపు సంతలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2024 బ్యాచ్‌కు చెందిన సౌమ్యకు మొదటి పోస్టింగ్ నిజామాబాద్‌లోనే ఉద్యోగం వచ్చింది.

**సౌమ్య మృతి బాధాకరం: సుదర్శన్‌రెడ్డి**

ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. సౌమ్య మృతి చెందడం బాధాకరమన్నారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడిన సౌమ్యను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసిందని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సీఎం సహాయనిధి ద్వారా రూ 800 కోట్లు పంపిణీ

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



సూర్యప్రతినిధి, ఒంగోలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 800 కోట్ల వరకు పంపిణీ చేసినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని ముప్పవరం క్యాంప్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 108 మంది అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రీవెన్సు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు గమనించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# కీలక రంగాలకు నిధుల వరద

## భారీ కేటాయింపులతో బడ్జెట్ కళకళ

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈసారి బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కల్పన, దేశ రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు కేటాయింపులను బట్టి స్పష్టమవుతోంది. మరి ఈ బడ్జెట్ లో ఏ రంగానికి ఎంత కేటాయించారో వివరంగా చూద్దాం.

### బడ్జెట్ రూ.53.47 లక్షల కోట్లు

రవాణా రంగం – రూ.5,98,520 కోట్లు
రక్షణ రంగం – రూ.5,94,585 కోట్లు
గ్రామీణాభివృద్ధి రంగం – రూ.2,73,108 కోట్లు
హోంశాఖ కార్యకలాపాలు -- రూ.2,55,234 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలు – రూ.1,62,671 కోట్లు
విద్యారంగం – రూ.1,39,289 కోట్లు
ఇంధన రంగం – రూ.1,09,029 కోట్లు
వైద్య, ఆరోగ్యం – రూ.1,04,599 కోట్లు
పట్టణాభివృద్ధి – రూ.85,522 కోట్లు



### రంగాలవారీగా బడ్జెట్ కేటాయింపులు

బడ్జెట్ పరిమాణం – రూ.53.47 లక్షల కోట్లు
రవాణా రంగం – రూ.5,98,520 కోట్లు
రక్షణ రంగం – రూ.5,94,585 కోట్లు
గ్రామీణాభివృద్ధి రంగం – రూ.2,73,108 కోట్లు
హోంశాఖ కార్యకలాపాలు -- రూ.2,55,234 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలు – రూ.1,62,671 కోట్లు
విద్యారంగం – రూ.1,39,289 కోట్లు
ఇంధన రంగం – రూ.1,09,029 కోట్లు
వైద్య, ఆరోగ్యం – రూ.1,04,599 కోట్లు
పట్టణాభివృద్ధి – రూ.85,522 కోట్లు
ఐటీ, టెలికాం – రూ.74,560 కోట్లు
వాణిజ్యం, పరిశ్రమలు – రూ.70,296 కోట్లు
సాంఘిక సంక్షేమం – రూ.62,362 కోట్లు
శాస్త్ర సాంకేతిక రంగాలకు – రూ.55,756 కోట్లు
పన్ను నిర్వహణ – రూ.45,500 కోట్లు
ఆర్థిక నిర్వహణ – రూ.20,649 కోట్లు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి – రూ.6,812 కోట్లు



**బడ్జెట్‌లో పెరిగేవి, తగ్గినవి ఇవే**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కీలక ప్రకటనలు చేశారు. దీంతో కొన్ని వస్తువుల ధరలు పెరగనున్నాయి, మరికొన్ని తగ్గనున్నాయి.
పెరిగేవి: విదేశీ మద్యం, లగ్జరీ వాచ్‌లు
తగ్గేవి: క్యాన్సర్ ఔషధాలు, డయాబెటిక్ మందులు, ఈవీ బ్యాటరీలు, సోనాల్ ప్యానల్స్, విదేశీ యాత్రలపై పన్ను, మైక్రో అవెన్స్, విదేశీ విద్య, చెప్పులు, ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు
వీటితో పాటు దేశీయంగా తయారయ్యే మొబైల్స్, ట్యాబ్లెట్ ధరలు కాస్త తగ్గే అవకాశం ఉంది.

**250,50 పాయింట్ల దిగువకు నిఫ్టీ**

క్యాన్సర్ రోగులు ఉపయోగించే 17 ఔషధాలపై పన్ను తగ్గింపు
సెంట్రల్ ఎక్సైజ్ నుంచి బయో గ్యాస్ ద్వారా ఉత్పత్తయ్యే సీఎన్‌జీకి మినహాయింపు
మైక్రో అవెన్స్‌పై పన్ను తగ్గింపు
పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గింపు
పన్ను వివాదాల్లో క్రిమినల్ చర్యల తీవ్రత తగ్గింపు
పన్ను వివాదాల్లో జైలుశిక్ష రెండేళ్లకు తగ్గింపు
జరిమానా చెల్లింపుతో రెండేళ్ల జైలుశిక్ష నుంచి మినహాయింపు

**ఖగోళశాస్త్ర పరిశోధనల అభివృద్ధి, తేసక్తి పెంచడమే లక్ష్యంగా చర్యలు**

నేషనల్ లార్జ్‌సోలార్ టెలిస్కోప్, నేషనల్ లార్జ్ ఇన్‌ఫ్రారెడ్ టెలిస్కోప్ ఏర్పాటు
హిమాలయన్ చంద్ర టెలిస్కోప్, కాస్మోస్–2 ప్లానిటోరియం ఏర్పాటు
తేరవాద, మహాయాన బౌద్ధ క్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు రూ.లక్షా 4వేల కోట్ల నిధులు

### ఒకే గొడుగు కిందకు అన్ని ఐటీ సేవలు

చిన్న మదుపరుల ప్రయోజం కోసం కీలక నిర్ణయం
కంపెనీల బైబ్యాక్ విధానాలకు శరాఘాతం
కార్పొరేట్ బైబ్యాక్ కొనుగోళ్లపై 22 శాతం పన్ను
నాన్ కార్పొరేట్ బైబ్యాక్ కొనుగోళ్లపై 30 శాతం పన్ను



**లాభాలతో కొనసాగతున్న సూచీలు**

లాభాలతో కొనసాగతున్న సూచీలు
219 పాయింట్ల లాభంతో 82,489.45 వద్ద కొనసాగుతున్న సెన్సెక్స్
51.77 పాయింట్ల లాభంతో 25,341.25 వద్ద ట్రేడవుతున్న నిఫ్టీ

### స్టాక్ మార్కెట్కు పన్నుల ఎఫెక్ట్

స్టాక్ మార్కెట్‌కు 'పన్ను' దెబ్బ
భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు
ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై ఎస్‌టీటీని పెంచడంతో నష్టాల్లోకి
సెన్సెక్స్ 833 పాయింట్లు పతనం



**ద్రవ్యలోటు 4.3 శాతానికి లక్ష్యం**

గతేడాదితో పోలిస్తే 0.1 శాతం తగ్గిన ద్రవ్యలోటు
2026–27లో ద్రవ్యలోటు 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యం
ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి నూతన ఆదాయ పన్ను చట్టం
రహదారి ప్రమాదాల పరిహారం వడ్డీపై పన్ను తొలగింపు



### డేటా సెంటర్లకు శుభవార్త

భారత్‌లో డేటా సెంటర్ల ఏర్పాటు చేసే సంస్థలకు భారీ శుభవార్త
2047 వరకూ డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు టాక్స్ హాలిడే
టాక్స్ హాలిడే నిర్ణయంతో క్లౌడ్ సేవల సంస్థలకు భారీ ప్రయోజనం

### ఏప్రిల్ 1 నుంచి కొత్త తేదాయపు పన్ను చట్టం




సరళతరం చేసిన ఫారాలు త్వరలో అందుబాటులోకి
సామాన్యులు సైతం ఫైల్ చేసేలా మార్పులు
ఎన్ఆర్ఎస్ కింద టీడీఎస్ 5, 20 శాతం నుంచి 2 శాతానికి తగ్గింపు
సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువు పెంపు
డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగింపు
పన్ను పరిధిలోకి మానవ వనరుల సరఫరా ఏజెన్సీలు
మానవ వనరుల సరఫరా ఏజెన్సీలపై 1 లేదా 2 శాతం టీడీఎస్
చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం ప్రత్యేక పథకం
విదేశీ యాత్రలపై ట్యాక్స్ తగ్గింపు
చదువులు, వైద్యంపై టీసీఎస్ 5శాతం నుంచి 2శాతానికి తగ్గింపు
మ్యాన్‌పవర్ సరఫరా చేసే సంస్థలపై టీడీఎస్ తగ్గింపు



# పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

● సేవారంగం విస్తరణతోనే వికసిత్ భారత్ సాధ్యం ● అరుదైన ఖనిజాలు వెలికితీతకు ప్రాధాన్యత ఇచ్చాం
● దిగుమతులకు ఉపయోగపడేలా 3 కెమికల్ పార్కులు తెస్తున్నాం ● మీడియాతో మాట్లాడిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత వేగం ఇవ్వడమే తమ ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. బడ్జెట్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దీర్ఘకాలిక అభివృద్ధికి నిర్మాణాత్మక సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం, నగరాల అభివృద్ధి, స్వదేశీ తయారీకి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు.
"ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగాలంటే పటిష్టమైన ఎకోసిస్టమ్ అవసరం. అందుకోసం నిర్మాణాత్మక సంస్కరణలు ఇప్పటికే ప్రారంభించాం. అవి నిరంతరం కొనసాగుతాయి. ఉత్పాదకత పెరగాలి, ఉపాధి అవకాశాలు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది" అని ఆమె చెప్పారు. 21వ శతాబ్దం పూర్తిగా టెక్నాలజీ ఆధారితమైందని, ఆ టెక్నాలజీ ప్రయోజనాలు సామాన్యుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ప్రతి నగరానికి ఏటా సుమారు రూ.1,000 కోట్ల మద్దతు**

నగరాల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు నగరాలే ఇంజిన్లను, ముఖ్యంగా టైర్–2, టైర్–3 నగరాలు, ఆలయ పట్టణాల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో సిటీ ఎకనామిక్ రీజియన్స్ (జజు=) ఆధారంగా నగరాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. ప్రతి ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు. "ప్రతి నగరానికి సంవత్సరానికి సుమారు రూ.1,000 కోట్ల మద్దతు అందిస్తాం. రెండో, మూడో శ్రేణి నగరాలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది" అని వివరించారు.
ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలపై కూడా ప్రభుత్వం భారీ దృష్టి సారించింది. సెమీకండక్టర్ మిషన్ ద్వారా దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెంపు, సాంకేతిక స్వావలంబన సాధన లక్ష్యమని చెప్పారు. ఎలక్ట్రానిక్ కంపోనెంట్ తయారీ కోసం రూ.40,000 కోట్ల ప్రత్యేక పథకం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా దిగుమతులపై ఆధారపడకుండానే దేశీయ తయారీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్) అవసరాలను దేశంలోనే తీర్చుకునేందుకు ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కారిడార్లు అభివృద్ధి చేస్తామని చెప్పారు. "ఈ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్ ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గిస్తాం. మ్యాగ్నెట్లు, ఇతర కీలక పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం" అని వివరించారు.

**సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకం**

పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామని మంత్రి స్పష్టం చేశారు. బయోఫార్మా రంగంలో పరిశోధనలకు ఊతమిస్తూ, ఆరోగ్య రంగంలో కొత్త అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా 21 జలమార్గాల అభివృద్ధి చేపట్టడంతో పాటు, ఆధునిక అగ్నిమాపక పరికరాలు, దేశీయ తయారీ టన్నెల్ బోరింగ్ యంత్రాలకు మద్దతు ఇస్తామని తెలిపారు. దిగుమతులకు తోడ్పడేలా మూడు కొత్త కెమికల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈలకు రూ.10,000 కోట్ల ప్రత్యేక నిధి కేటాయించి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక బలాన్నిస్తామని చెప్పారు. ఖాదీ, చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం, యువతకు నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు.
బడ్జెట్ అంచనాల ప్రకారం 2026–27లో నాన్–డెబ్ట్ రిసీట్స్ రూ.36.5 లక్షల కోట్లు, మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా ఉండనుంది. కేంద్రానికి నికర పన్ను ఆదాయం రూ.28.7 లక్షల కోట్లు అంచనా వేశారు. స్థూల మార్కెట్ అప్పులు రూ.17.2 లక్షల కోట్లు, నికర అప్పులు రూ.11.7 లక్షల కోట్లు ఉంటాయని తెలిపారు. ఆర్థిక లోటు జీడీపీలో 4.3 శాతంగా ఉండనుందని అంచనా వేయగా, అప్పు– జీడీపీ నిష్పత్తి 55.6 శాతానికి తగ్గుతుందని పేర్కొన్నారు. మొత్తంగా బడ్జెట్ టెక్నాలజీ, స్వదేశీ తయారీ, నగరాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి సృష్టి వంటి అంశాలకు సమగ్ర ప్రాధాన్యం ఇచ్చిందని, దీని ద్వారా దేశం వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకెళ్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

# చిన్న, సన్నకారు రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు

● చేపల పెంపకం, పశు సంవర్ధక శాఖలో భారీ ప్రోత్సాహకాలు ● తీర ప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల పెంచే రైతులకు ఊతం




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కేంద్ర బడ్జెట్ లో చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రాధాన్యమిచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అధిక దిగుబడి ఇచ్చే పంటలతో పాటు అధిక విలువైన పంటల దిశగా రైతులను ప్రోత్సహిస్తామని తెలిపారు. కొబ్బరి ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక ప్రోత్సాహక పథకం.. కాయలు కాయని చెట్ల స్థానంలో కొత్త చెట్ల నాటకానికి ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు. జీడిపప్పు, కోకో ఉత్పత్తి కోసం ప్రత్యేక చర్యలు, గంధం చెట్ల వనాలు, బాదం, పైన్‌నట్స్ కోసం ప్రత్యేక పథకం తీసుకొస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 500 రిజర్వాయర్లలో చేపల పెంపకానికి తోడ్పాటు అందిస్తామన్నారు. పశు సంవర్ధక శాఖలో భారీ ప్రోత్సాహకాలు, అధిక విలువ పంటలకు ప్రోత్సాహం, తీర ప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల నాటకానికి ప్రోత్సాహం ఇస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్, వ్యవసాయ రంగ వృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసింది. పంటలపైనే కాకుండా, వ్యవసాయ అనుబంధ రంగాలైన మత్స్య, పశుపోషణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ బడ్జెట్‌లో కీలక ప్రతిపాదనలు చేశారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ రెండు రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగం స్పష్టం చేసింది.

**మత్స్య రంగానికి సమగ్ర చేయూత**

దేశ వ్యవసాయ జీడీపీలో, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా, 500 జలాశయాలు, 'అమృత్ సరోవర్'లను సమీకృతంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఈ జలాశయాలు ఒకవైపు సాగునీటి అవసరాలు తీరుస్తూనే, మరోవైపు చేపల పెంపకానికి అనువుగా మారనున్నాయి. తద్వారా భూమిలేని, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ వనరులు లభిస్తాయి.
ముఖ్యంగా తీర ప్రాంతాల్లో స్టార్టప్‌లు, మహిళా సంఘాలు, మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంఘాలను భాగస్వామ్యం చేసి విలువ గొలుసును పటిష్టం చేయనున్నారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా ఈ ప్రణాళిక దోహదపడుతుంది. చేపల ల్యాండింగ్ కేంద్రాలు, కోల్డ్ చైన్‌లు, ప్రాసెసింగ్ సౌకర్యాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా మత్స్యకారులకు మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టనున్నారు. సముద్ర వాణిజ్యంలో పోటీతత్వాన్ని పెంచేందుకు, భారత ప్రత్యేక ఆర్థిక మండలి , అంతర్జాతీయ జలాల్లో భారతీయ నౌకలు పట్టుకున్న చేపలను భారత ఓడరేవులకు తీసుకొస్తే సుంకం లేకుండా పరిగణిస్తారు. అదే సమయంలో, వాటిని విదేశీ పోర్టులకు తరలిస్తే ఎగుమతులుగా భావిస్తారు. అలాగే, గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతి చేసిన సముద్ర ఉత్పత్తుల విలువలో సుంకం లేని ముడిసరుకుల దిగుమతి పరిమితిని 1% నుండి 3%కి పెంచారు.

**పశుపోషణతో గ్రామీణ ఉపాధి**

రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుపోషణ రంగాన్ని మరో కీలకమైన అస్త్రంగా ప్రభుత్వం గుర్తించింది. గ్రామీణ, పాక్షిక–పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు పలు చర్యలను ప్రకటించారు.
పశుపోషణ రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు క్రెడిట్–లింక్డ్ సబ్సిడీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పాడి, పౌల్ట్రీ, సంబంధిత కార్యకలాపాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సులభంగా ప్రారంభించి, విస్తరించేందుకు ఇది మార్గం సుగమం చేస్తుంది. తద్వారా ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించవచ్చు.
పశుపోషణ మౌలిక సదుపాయాలను ఆధునీకీకరించడంపై కూడా బడ్జెట్‌లో దృష్టి సారించారు. మెరుగైన పశు ప్రజనన కేంద్రాలు, మేలైన దాణా వ్యవస్థలు, పశు ఆరోగ్య సేవలు, ఉన్నతమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తారు. ఈ ఆధునికీకరణతో పశుపోషణను కేవలం జీవనాధారం నుండి వ్యవస్థీకృత, మార్కెట్–ఆధారిత వ్యాపారంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పాడి, పౌల్ట్రీ రంగాలలో సేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను పెంచడం ద్వారా సామర్థ్యాన్ని పెంచి, వ్యర్థాలను తగ్గించి, రైతులకు అదనపు విలువలో ఎక్కువ వాటా దక్కేలా చూడనున్నారు.



# ఆరోగ్య రంగానికి నిర్మలమ్మ ప్రాధాన్యత

● దేశవ్యాప్తంగా 5 మెడికల్ హబ్‌లు, లక్ష ఏహెచ్పీల ఏర్పాటు ● వైద్య అనుబంధ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం
● లక్ష ఏహెచ్‌పీల ఏర్పాటు చేస్తాం ● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ను వైద్య పర్యాటక రంగానికి ప్రపంచ గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం అన్నారు. ఇంకా వైద్య అనుబంధ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. సుమారు లక్ష ఏహెచ్‌పీల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**మూడు కొత్త తేయుర్వేద అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు**

నాణ్యమైన ఆయుర్వేద ఔషధ ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఇంకా మూడు కొత్త ఆయుర్వేద అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, జామ్‌నగర్‌లో ఆయుర్వేద ఔషధ అభివృద్ధి సంస్థ నెలకొల్పనున్నట్లు పేర్కొన్నారు. సుమారు లక్ష హెల్త్ ప్రొఫెషనల్సును తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయుర్వేద, యోగా, మానసిక ఆరోగ్య సేవలతో పాటు వైద్య విద్య విస్తరణపై దృష్టి సారించినట్లు చెప్పారు.

**తేయుష్ పార్మసీలు, డ్రగ్ టెస్టింగ్ ల్యాబొరేటరీలు, తేయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులకు కృషి**

యోగా, ఆయుర్వేద సేవల కోసం సుమారు 1.5 లక్షల సేవకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్ సహా విదేశాల్లో యోగా, ఆయుర్వేదానికి పెరుగుతున్న డిమాండ్ను ఇది సూచిస్తోందన్నారు. ఆయుష్ పార్మసీలు, డ్రగ్ టెస్టింగ్ ల్యాబొరేటరీలు, ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులకు కృషి చేస్తామని ప్రతిపాదించారు. కొవిడ్–19 తర్వాత ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిందని అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ "ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే గౌరవం పొందుతున్న పురాతన భారతీయ యోగాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితికి తీసుకెళ్లడంతో దానికి ప్రపంచ గుర్తింపు లభించింది. కొవిడ్ తర్వాత, ఆయుర్వేదం కూడా ఇదే విధమైన గుర్తింపును పొందింది. అధిక–నాణ్యత గల ఆయుర్వేద ఉత్పత్తులను ఎగుమతి చేయడం వల్ల రైతులు మూలికలను, వాటిని ప్రాసెస్ చేసే వ్యవస్థను పెంచుకోవచ్చు. పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి, మరికొన్ని చర్యలు తీసుకుంటున్నాం." అని అన్నారు.

**మానసిక తేరోగ్య చికిత్స కోసం చర్యలు**

మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాల్లో అంతరాలను పరిష్కరించేందుకు ప్రముఖ మానసిక ఆరోగ్య సంస్థ అయిన ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్ 2.0ని స్థాపించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఈ చర్య మానసిక ఆరోగ్య సంరక్షణ, ట్రామా సేవలకు కేంద్రం నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నట్లు చెప్పారు. "మానసిక ఆరోగ్యం, ట్రామా కేర్‌కు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. ఇప్పటి వరకు ఉత్తర భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఎలాంటి జాతీయ సంస్థలు లేవు. అందువల్ల మేము తాజాగా ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్ 2.0ని ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకోసం రాంచీ, తేజ్‌పూర్‌లలో జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలను ప్రాంతీయ అత్యున్నత సంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తాం" అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**అత్యవసర ట్రామా కేర్ సౌకర్యాలు బలోపేతం**

దేశవ్యాప్తంగా అత్యవసర ట్రామా కేర్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి చర్యలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వైద్య అత్యవసర పరిస్థితులు తరచుగా కుటుంబాలపై, ముఖ్యంగా పేదలపై ఊహించని ఆర్థిక భారాలను మోపుతాయని ఆమె అన్నారు. ఇందుకోసం అత్యవసర, ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా ఆసుపత్రులలో ఈ సామర్థ్యాలను 50 శాతం బలోపేతం చేస్తామని వెల్లడించారు.

**పశువైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహం**

పశువైద్య కళాశాలలు, పారా పశువైద్య కళాశాలలు, బ్రీడింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. పశువైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహంతో పాటు ప్రత్యేక రుణాలు, ప్రోత్సాహాలు అందించేలా నూతన విధానం తీసుకువస్తామని వెల్లడించారు.

# అన్నదాతల అరచేతికి 'భారత్ విస్తార్'



● వ్యవసాయ సాగుకు 'ఏఐ' దన్ను ● ప్రాంతీయ భాషల్లో వ్యవసాయ సూచనలిచ్చే ఏఐ టూల్
● రైతుల కోసం 'భారత్ విస్తార్' ● వ్యవసాయ సూచనలిచ్చే బహుభాషా టూల్
● పశుపోషణ, డైరీ, పౌల్ట్రీ పరిశ్రమలకు 'క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం' ● కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశ రైతులకు గుడ్ న్యూస్. 'భారత్ విస్తార్' పేరుతో ఏఐ బహుభాషా టూల్‌ను తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'భారత్ విస్తార్' టూల్‌తో కేంద్ర ప్రభుత్వ అగ్రి స్టాక్ వెబ్‌సైట్లను, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) వ్యవసాయ మార్గదర్శకాలను, అధునాతన ఏఐ సిస్టమ్‌లను అనుసంధానిస్తారు. దేశ రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి 'భారత్ విస్తార్'లోని ఏఐ సమాచారం దోహదపడుతుందని నిర్మల తెలిపారు. పంటసాగు చేపట్టే క్రమంలో ముప్పును తగ్గించే విలువైన సలహాలను ఇది అందిస్తుందన్నారు.
తద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులను ఏఐతో ఏకీకృతం చేయాలనే భారత సర్కారు విజన్ కూడా సాకారం అవుతుందన్నారు. రైతులు తమతమ ప్రాంతీయ భాషల్లోనే ఈ టూల్ ద్వారా వ్యవసాయ సూచనలను పొందొచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. పంటసాగు మెళకువలు, పంట ఉత్పాదకతను పెంచే సిఫారసులు, వాతావరణ సూచనలు, పంటల తాజా మార్కెట్ ధరలు వంటి సమాచారం మొత్తం 'భారత్ విస్తార్' టూల్‌లో ఉంటుందన్నారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం ప్రస్తుతం దేశంలో ఉన్న 46.1 శాతం మంది రైతులకు ఈ ఏఐ టూల్ ఉపయోగపడుతుందన్నారు.

**పశుపోషణ, ఫిషరీస్, డైరీ, పౌల్ట్రీ రంగాలకు వరాలు**

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.1,27,290 కోట్లు కేటాయించారు.

**రూ.10,466.39 కోట్లను వ్యవసాయ పరిశోధన, విద్యకు కేటాయించారు.**

ఫిషరీస్ (మత్స్యకార) రంగం కోసం 500 రిజర్వాయర్లు, అమృత్ సరోవర్‌ల సమీకృత అభివృద్ధి. దేశంలోని సముద్ర తీర ప్రాంతాల మత్స్యకారులకు చేయూత. స్టార్టప్‌లు, మహిళా సంఘాలు, రైతుల ద్వారా మత్స్యకారులకు మార్కెట్ లింకేజీ ఏర్పాట్లు.
పశుపోషణ, డైరీ, పౌల్ట్రీ రంగాల్లోని పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునికీకరణ కోసం 'క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం' అమలు. సప్లై చైన్ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు డైరీ, పౌల్ట్రీ పరిశ్రమలకు చేయూత. తద్వారా గ్రామీణ, పట్టణ **ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ఏర్పాట్లు.**
పలు రాష్ట్రాల్లో కొబ్బరి, చందనం (శాండల్ వుడ్), జీడిపప్పు, కొకోవా, అగార్ చెట్లు, బాదం, వాల్ నట్స్, పైన్ నట్స్ లాంటి పంటలను సాగు చేసే దిశగా రైతులకు ప్రోత్సాహం. జీడిపప్పు, కొకోవా ప్రాసెసింగ్‌లో భారత పరిశ్రమలు స్వయం సమృద్ధిని సాధించేలా ప్రోత్సాహం. ఈ విభాగంలో 2030 నాటికి భారతీయ బ్రాండ్ల ఆవిర్భావానికి చేయూత.

**వ్యవసాయ రంగం వల్లే 7 శాతం తేర్థిక వృద్ధి రేటు**

"భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7 శాతానికి పెరిగిందంటే అందుకు ప్రధాన కారణం వ్యవసాయ రంగమే. మేం వ్యవసాయ రంగ వికాసానికి గతంలోనూ చాలా చర్యలను చేపట్టాం. అవి మంచి ఫలితాలను ఇచ్చాయి. లక్షలాది మంది చిన్న, సన్నకారులు జీవితాల్లో ఎదిగారు. విత్తనాలు, ఎరువులతో ముడిపడిన సప్లైలో రైతులు కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ సాగునీరు, విద్యుత్, ఎరువులను సమర్థంగా వినియోగించుకొని భారత రైతులు పంటల ఉత్పాదకతను పెంచుతున్నారు. దేశంలో దాదాపు కోటి మంది రైతులు, 3 కోట్ల మంది చిరువ్యాపారుల జీవితాలు కొబ్బరిసాగుపై ఆధారపడి ఉన్నాయి. కొబ్బరి ఉత్పత్తిలో ప్రపంచ నంబర్ 1 స్థానంలో భారత్ ఉంది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడంతో పాటు చిన్న,సన్నకారు రైతులను పైకి తీసుకురావడమే వికసిత భారత్ మిషన్ లక్ష్యం" అని ఆర్థిక మంత్రి నిర్మల చెప్పారు.

**తే ప్రజలను, తే రాష్ట్రాలను మేం విస్మరించలేదు!**

"మేం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని చెబుతుంటాం. దాన్ని చేతల్లో అమలు చేసి కూడా చూపిస్తాం. దేశ వ్యవసాయ రంగంలో ఈ దిశగా చాలా పనులు చేశాం. పంటసాగు ఉత్పాదకతను రైతులు పెంచుకోవడంలో దోహదపడ్డాం. చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయమూ లాభదాయకంగా మారేలా చేయగలిగాం. రైతులకు ముమ్మర శిక్షణా కార్యక్రమాలను నిర్వహించగలిగాం. దేశ వ్యవసాయ రంగ ఆదాయంలో దాదాపు 16 శాతం వాటా పశుపోషణ విభాగానిదే. అందుకే పాడిరైతులను, పాల డైరీల నిర్వాహకులను ప్రోత్సహించాలని మేం నిర్ణయించాం. ప్రత్యేకించి దేశంలోని పేద వర్గాల ప్రజలను మేం ఎన్నడూ మర్చిపోలేదు. అంతగా ఆర్థిక వనరులు లేని రాష్ట్రాలను కూడా విస్మరించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉపాధి కల్పనకు, పారిశ్రామిక వికాసానికి పెద్దపీట వేశాం. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆర్థిక మంత్రి నిర్మల పేర్కొన్నారు.

# విచారణపై తీవ్ర ఉత్కంఠ

● మాజీ సీఎం కేసీఆర్ ముందుకు సిట్ ● ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రశ్నల వర్షం

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్ విచారణ కొనసాగింది నందినగర్‌లోని ఆయన నివాసంలోనే సిట్ అధికారులు ప్రశ్నించారు. గతంలో అధికారులు, రాజకీయ నాయకులు ఇచ్చిన సమాచారం ఆధారంగా కేసీఆర్ ను ప్రశ్నిస్తూ ఆయన స్టేట్ మెంట్ రికార్డు చేస్తున్నట్లు సమాచారం. 'పెద్దాయన' ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని పలువురు అధికారులు విచారణలో చెప్పడంతో ఆ పెద్దాయన మీరేనా? మీ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? ఫోన్ ట్యాపింగ్ లో మీ ప్రమేయం ఏంటి అనే కోణంలో సిట్ అధికారులు ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు కేసీఆర్ ను సిట్ విచారిస్తుండగా మరోవైపు తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. కేసీఆర్ నివాసం వద్దకు వెళ్లేందుకు వారు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మరోపైపు సీఎం రేవంత్ రెడ్డి నివాసం ముట్టడికి బీఆర్ఎస్ ప్రయత్నించే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరికలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ ద్వారా డాక్యుమెంట్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు...

**ఫోన్‌ట్యాపింగ్ తేరోపణలు.. 600 మందిపై నిఘా? :** ఈ కేసులో ప్రధాన ఆరోపణ ఏమిటంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు సహా 600 మందికి పైగా వ్యక్తుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది. ఈ వ్యవహారంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు కీలక పాత్ర పోషించినట్లు సిట్ గుర్తించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావు ఉన్నారు. ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావు వంటి బీఆర్ఎస్ కీలక నేతలను సిట్ విచారించింది. పలువురు పోలీసు అధికారులను అరెస్టు కూడా చేసింది. ఈ క్రమంలోనే తాజాగా కేసీఆర్ విచారణతో ఈ కేసు మరింత కీలక దశకు చేరిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ విచారణ ఎలాంటి సంచలన విషయాలను వెలుగులోకి తెస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.



**మధ్యాహ్న భోజన సమయంలో కేసీతేర్ భావోద్వేగం :** మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా తన నివాసంలో అధికారుల ప్రశ్నలను ఎదుర్కొంటున్న సమయంలో కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిపోసా, ఉద్యమ రచన చేసిన గదిలోనే విచారణ ఎదురుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు.

# కలర్స్

LIFE IS A RAINBOW



## బ్యాంకింగ్ మరింత

# బలోపేతం

- వికసిత భారత్ లక్ష్యం దిశగా అడుగులు
- సామాన్యులకు ఊరట నిచ్చే అంశాలు
- ఉద్యోగ పన్ను రాయితీలలో కనిపించని తేడాలు

**మన భారతదేశం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ 2026 సామాన్యులకు ఎటువంటి రాయితీలు లేకుండా ప్రకటించారని చెప్పొచ్చు. భారతదేశంలో ప్రతి బడ్జెట్ టైంలో సామాన్యులు, సామాన్య ఉద్యోగులు ఎదురుచూసేది ఇన్కంటాక్స్ మరియు ఇతర పన్ను రాయతీల కోసమే. అయితే ఈసారి మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎటువంటి మార్పులు లేకుండా యధాతధంగా గత సంవత్సరపు టాక్సు సిస్టమ్ ను ఉంచుతూ, కొత్త ఐటి ఆక్ట్ 2025 ఈ ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వస్తుందని తెలియజేశారు.**

### "వికషిత్ భారత్" దిశగా ఆర్థిక కేటాయింపులు




ఇక బడ్జెట్‌లో ఆదాయం రాకలో మొత్తం పన్నులు మరియు ఇతర రాబడి 36.50 లక్షల కోట్లు కాగా, మార్కెట్ రుణాలు 17.20 లక్షల కోట్లు, అంటే మొత్తంగా రాబడి 53.50 లక్షల కోట్లు కాగా,మొత్తం ఖర్చులు 53.47 లక్షల కోట్లుగా వుంది. ద్రవ్యలోటు 4.3 శాతంగా చూపుతున్నారు. గత సంవత్సరం 4.4 శాతం వుంది. అయితే మొత్తంగా "వికషిత్ భారత్" దిశగా ఆర్థిక కేటాయింపులు, ప్రత్యేక కమిటీ ల ఏర్పాట్లు, బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగాలలో దృష్టి సారిస్తూన్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

### విదేశీ చదువులు, టూర్లు వెళ్లేవాళ్లకి గుడ్‌న్యూస్



మధ్యతరగతి ఇళ్లలో ఇప్పుడు పిల్లలను విదేశాలకు పంపడం లేదా ఫ్యామిలీతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇటీవల సాధారణం అయిపోయింది. అయితే విదేశాలకు డబ్బు పంపేటప్పుడు ప్రభుత్వం టీసీఎస్ పేరుతో భారీగా పన్ను వసూలు చేసేది. ఇప్పుడు దానిని ప్రభుత్వం భారీగా తగ్గించింది. విదేశీ టూర్ ప్యాకేజీల మీద గతంలో 5 శాతం నుంచి 20 శాతం వరకు ఉన్న టీసీఎస్‌ను ఇప్పుడు 2 శాతానికి తగ్గించేశారు. పిల్లల చదువుల కోసం లేదా విదేశాల్లో వైద్యం కోసం పంపే నిధుల మీద కూడా పన్నును 2 శాతానికి తగ్గించారు. దీనివల్ల విదేశాల్లో చదివించే తల్లిదండ్రులకు చేతిలో ఎంతో కొంత డబ్బు మిగులుతుంది.

### చాబహార్‌కు బడ్జెట్‌లో సున్నా..



అమెరికా - ఇరాన్ దేశాల మధ్య గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు కొనసాగు తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో భారత్ నిర్మిస్తున్న చాబహార్ ఓడరేవు ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయక పోవడం ఆసక్తిక రంగా మారింది. గతేడాది సెప్టెంబర్‌లో ఇరాన్ పై అమెరికా తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించింది. చాబహార్ ఓడరేవును నిర్మిస్తున్న భారత్‌కు 6 నెలల పాటు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ గడువు ఏప్రిల్ 26తో ముగియనుండటం గమనార్హం. మరోవైపు భారత్ నుంచి అత్యధికంగా విదేశీ సాయం పొందుతున్న దేశంగా భూటాన్ ఉంది. గతేడాది భూటాన్ కు రూ. 2,150 కోట్లు కేటాయించగా.. ఈసారి రూ.2,289 కోట్లు బడ్జెట్‌లో అందించ డం గమనార్హం.

నేడు భారతీయ బ్యాంకింగ్ రంగం బలమైన బ్యాలెన్స్ షీట్లు, లాభదాయకతలో చారిత్రాత్మక గరిష్టాలు, మెరుగైన ఆస్తి నాణ్యత మరియు దేశంలోని 98% గ్రామాలను మించిపోయిన కవరేజ్ ద్వారా వర్గీకరించబడింది. ఈ సమయంలో, ఈ రంగం యొక్క సంస్కరణల నేతృత్వంలోని వృద్ధి మార్గంలో కొనసాగడానికి అవసరమైన చర్యలను భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంచనా వేయడానికి మేము సరైన స్థానంలో ఉన్నాము అని మంత్రి తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కాసేపటి క్రితం పార్లమెంట్‌లో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాదితో పోలిస్తే ద్రవ్యలోటు 0.1 శాతం తగ్గినట్టు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే రాబోయే ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు రూ.28.70 లక్షల కోట్లు అని అంచనా వేశారు. ఇక, మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు అని పేర్కొన్నారు.ఆర్థిక స్థిరత్వం, సమ్మిళితం మరియు వినియోగదారుల రక్షణను కాపాడుతూ, ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, భారతదేశ తదుపరి దశ వృద్ధికి అనుగుణంగా మార్చడానికి "వికసిత్ భారత్" కోసం బ్యాంకింగ్ రంగం పై ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేయాలని మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు.వికసిత్ భారత్ కోసం నాన్ ఫైనాన్సింగ్ బ్యాంకింగ్ కంపెనీల దార్శనికత క్రెడిట్ పంపిణీ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడానికి స్పష్టమైన లక్ష్యాలతో వివరించబడిందని, ప్రభుత్వ రంగ ఎన్‌బిఎఫ్‌సి లలో స్థాయిని సాధించడానికి మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, మొదటి దశగా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్లను పునర్నిర్మించాలని ప్రతిపాదించారు.భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా, విదేశీ పెట్టుబడుల కోసం మరింత సమకాలీనమైన, వినియోగదార, స్నేహపూర్వక చట్రాన్ని రూపొందించడానికి విదేశీ మారక నిర్వహణ (రుణేతర పరికరాలు) నియమాలను సమగ్రంగా సమీక్షించాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారు.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో షేర్లు ఒక రోజులో 19.18 శాతం నష్టపోయాయి. కోవిడ్ తర్వాత ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఈ స్థాయి పతనం నమోదు కావడం ఇదే మొదటిసారి. స్టాక్ మార్కెట్లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ పెంచుతున్నట్లు ప్రకటించడం వల్లే మార్కెట్లు ప్రతికూలంగా స్పందించాయని నిపుణులు భావిస్తున్నారు.ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్‌ను 0.02 శాతం నుండి 0.05 శాతానికి పెంచాలని ప్రతిపాదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. దీంతో స్టాక్ మార్కెట్లలో భారీ అమ్మకాలు కనిపించాయి."సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను" వాటాల కొనుగోలు, అమ్మకాలపై ఈ పన్ను విధిస్తారు.ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్లలో సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్‌ను రెట్టింపు కంటే ఎక్కువ చేయాలనే ప్రతిపాదన ఉందని ఆర్థిక మంత్రి అన్నారు. ఫ్యూచర్ అండ్ ఆప్షన్‌లపై ప్రస్తుతం ఎస్‌టీటీ 0.02%గా ఉంది. ఇప్పుడు దానిని 0.05%కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది ఆర్థిక మార్కెట్లలో ఆదాయాన్ని పెంచడానికి, స్థిరత్వాన్ని పెంచడానికి షేర్ల లావాదేవీలపై ఈ పన్నును విధిస్తున్నారు.ఇది పూర్తిగా విలువ ఆధారితమైనది. అంటే కొనుగోలు చేసిన లేదా అమ్మిన షేర్ల విలువ ఎక్కువగా ఉంటే కొనుగోలు చేసిన లేదా అమ్మిన వ్యక్తి లాభపడ్డాడా లేదా నష్టపోయాడా అనే దానితో సంబంధం లేకుండా ఎస్‌టీటీ కూడా అదే స్థాయిలో ఉంటుంది.మార్కెట్‌లో స్పెక్యులేషన్‌ను తగ్గించేందుకు ఎస్‌టీటీని 2004 అక్టోబర్ 1న ప్రవేశ పెట్టారు. షేర్ల లావాదేవీల సమయంలోనే లాభనష్టాలతో సంబంధం లేకుండా ఈ పన్నును వసూలు చేస్తారు.

### మార్కెట్లు క్షీణత నమోదు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో బడ్జెట్ సమర్పణ సందర్భంగా చేసిన ప్రసంగానికి స్టాక్ మార్కెట్ ప్రతికూలంగా స్పందించింది. ఆర్థిక మంత్రి ప్రసంగం ముగిసే సమయానికి స్టాక్ మార్కెట్ గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. సెన్సెక్స్ ఒక దశలో 2300 పాయింట్లు పడిపోయింది.210 షేర్లు 52 వారాల కనిష్ట స్థాయికి దిగజారాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఆరేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకరో.

**ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం**

కొత్త ఆదాయపు పన్ను చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రకటించారు. ఆదాయ పన్ను నియమాలను మరింత సరళీకరించి, త్వరలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆదాయ పన్ను ఫారమ్‌లను సరళీకరించనున్నట్లు చెప్పారు. నామమాత్రపు రుసుముతో రివైజ్డ్ రిటర్న్‌లను మార్చి 31 వరకు దాఖలు చేయవచ్చన్నారు. ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలుకు సంబంధించిన కాలపరిమితి, నియమాలలో మార్పులు చేశామని ఆర్థిక మంత్రి అన్నారు. ఇక నుంచి, ఐటీఆర్-1, ఐటీఆర్-2 దాఖలు చేసేవారు జులై 31 వరకు రిటర్న్‌లను దాఖలు చేయవచ్చన్నారు. అయితే, ఈసారి ఆదాయపు పన్ను శ్లాబులలో ఎలాంటి మార్పులూ లేవు.వాస్తవానికి, గత సంవత్సరం ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ప్రకారం, రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి ఆదాయపు పన్ను లేదు. జీతభత్యాలకు స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000, కాబట్టి మొత్తంగా రూ. 12,75,000 వరకు పన్ను ఉండదు.

**బంగ్లాదేశ్‌కు నిధులు కట్**

భారత దేశంపై ఉన్న కోపంతో మైనారిటీలైనా హిందువులపై బంగ్లాదేశ్ లో దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతీ ఏటా విదేశీ సాయం కింద కేటాయించే బడ్జెట్ కేటాయింపుల్లో బంగ్లాదేశ్ వాటాను కేంద్రం గణనీయంగా తగ్గించింది. గతేడాది రూ.120 కోట్లుగా ఉన్న బడ్జెట్ కేటాయింపును ఈసారి సగానికి తగ్గించింది.

**భూటాన్‌కు అత్యధిక సాయం..**

విదేశీ మంత్రిత్వశాఖ పరిధిలో విదేశీ సహాయం కేటాయింపుల్లో భాగంగా పలు సరిహద్దు దేశాలకు రూ. 5,685.56 కోట్లు కేంద్ర బడ్జెట్ లో కేటాయించారు. ఇందులో అత్యధికంగా భూటాన్ కు రూ.2,288 కోట్లు నిర్దేశించారు. అఫ్గనిస్తాన్ కు రూ.150 కోట్లు ప్రకటించారు. అయితే బంగ్లాదేశ్ తో గత కొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలను పరిగణలోకి తీసుకొని ఆ దేశానికి కేటాయింపులను రూ.60 కోట్లకు పరిమితం చేశారు. షేక్ హసీనా తర్వాత బంగ్లాదేశ్ లో ఏర్పడ్డ ముహమ్మద్ యూనస్ ప్రభుత్వం (తాత్కాలిక ప్రభుత్వం) పాక్ తో సన్నిహితంగా వ్యవహరిస్తోంది. భారత వ్యతిరేక విధానాలను అవలంభిస్తుండటంతో కేంద్రం ఈ మేరకు విదేశీ సాయం కింద కేటాయించే నిధుల్లో 50 శాతం మేర కోత విధించినట్లు తెలుస్తోంది.

**ట్యాక్స్ మార్పులు లేవుగా :** చాలా మంది ఆశించినట్లుగా ఈ సారి ఆదాయపు పన్ను స్లాబుల్లో ప్రభుత్వం ఎలాంటి కొత్త మార్పులు చేయలేదు. అంటే పోయిన ఏడాది ఉన్న రూల్స్ ఈ ఏడాది కూడా వర్తిస్తాయి. కొత్త పన్ను విధానం తీసుకున్న వారికి ఏడాదికి రూ.12 లక్షల వరకు సంపాదన ఉంటే ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. దీనికి తోడు ఉద్యోగులకు ఉండే రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ కూడా కలుపుకుంటే.. మొత్తం రూ.12.75 లక్షల వరకు జీతం ఉన్నవారికి ట్యాక్స్ సున్నా అన్నమాట. ఉద్యోగులకు ఇది ఓ రకంగా ఊరటే అని చెప్పవచ్చు.

**ఆరోగ్యం విషయంలో భారీ ఊరట :** మన ఇంట్లో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే ఆస్పత్రి బిల్లుల కంటే మందుల ఖర్చే ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోతుంది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం క్యాన్సర్ చికిత్సలో వాడే 17 రకాల మందుల మీద పన్నులను పూర్తిగా ఎత్తేసింది. దీనివల్ల క్యాన్సర్ మందుల ధరలు భారీగా తగ్గుతాయి. అలాగే మరికొన్ని అరుదైన వ్యాధుల మందుల మీద కూడా పన్ను రాయితీలు ఇచ్చారు.

**వెంకటేశ్వర దాస్**
**స్యూర్య కల్చరల్ రిపోర్టర్, విశాఖ పట్నం**
**99892 65111**

### కొత్తదనం లేని బడ్జెట్



ఇక మన ఈ బడ్జెట్‌లో కేటాయింపుల విషయానికొస్తే డిఫెన్స్ శాఖకు 7.84 లక్షల కోట్లు (6.81) రోడ్స్ అండ్ హైవేస్ 3.10 (2.87), వ్యవసాయ రంగానికి 1.63(1.51) వి బి జి రామ్ జి కు 0.96 జలజీవన్ మిషన్‌కు 0.68(0.67) అంతరిక్ష పరిశోధనలకు 0.14 ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు పబ్లిక్ కేపెక్స్‌కు 12.2(11.2) (బ్రాకెట్ల్ లో గత సంవత్సరపు కేటాయింపులు) ప్రకటించారు.ఎటువంటి కొత్తదనం లేని బడ్జెట్ గా చెప్పుకోవచ్చు. అయితే వైద్య రంగంలో పలు ప్రమాదకర వ్యాధులకు వాడే మందుల ధరలు తగ్గే అవకాశం వుంది.

### బడ్జెట్ వేళ తగ్గిన బంగారం, వెండి ధరలు



బడ్జె ట్‌లో సామాన్యులకు ఆదాయపు పన్నులో భారీగా రాయితీ ఇచ్చారు. ఆ తర్వాతి కొద్ది సేపటికే స్టాక్ మార్కెట్‌లో పెద్ద షాక్ తగిలింది. ఒక్కసారిగా మార్కెట్ కుప్పకూలింది. దానితో బంగారం, వెండి ధరలు సరికొత్త రికార్డు సృష్టించాయి. బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా నేడు బంగారం ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 85 వేల రూపాయలకు చేరువైంది. ప్రీ-బడ్జెట్ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.84,000 దాటింది. ఇదే అత్యధిక ధరగా మార్కెట్ తెలిపింది. ప్రభుత్వం బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఇదే జరిగితే బంగారం ధరలు మరింత పెరగనున్నాయి. గత బడ్జెట్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. బడ్జెట్ తర్వాత బంగారం ధరలు దాదాపు రూ.500-600 పెరిగాయి. 24 క్యారెట్ల 999 స్వచ్ఛమైన బంగారం ధరలు రూ.85 హెక్టార్లకు చేరువయ్యాయి. జీఎస్టీతో కలిపి 999 స్వచ్ఛత కలిగిన బంగారం తలం దాదాపు రూ.84,800గా ఉంది. బడ్జెట్ తర్వాత ఈ భారీ పెరుగుదల కనిపించింది. 23 క్యారెట్ల బంగారం ధర తులం 84 వేల 200 రూపాయలకు చేరుకుంది. కాబట్టి ఇప్పుడు బంగారం కొనడం చాలా కష్టం అవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ పతనం కావడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. 23 క్యారెట్ల బంగారం ధర తులం 84 వేల 200 రూపాయలకు చేరుకుంది. కాబట్టి ఇప్పుడు బంగారం కొనడం చాలా కష్టం అవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ పతనం కావడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు.

# రక్షణ రంగానికి నిర్మలమ్మ పెద్దపీట

● 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.7.84 లక్షల కోట్లు కేటాయింపు ●2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.6.81 లక్షల కోట్లు కేటాయింపు ● గతేడాదితో పోలిస్తే 1.03 లక్షల కోట్లు అదనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వార్షిక బడ్జెట్లో రక్షణ రంగానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెద్దపీట వేశారు . 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.7.84 లక్షల కోట్లను రక్షణ రంగానికి కేటాయించారు. ఇది 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగానికి కేటాయించిన బడ్జెట్తో పోలిస్తే చాలా ఎక్కువ. గతేడాది రక్షణ రంగానికి రూ.6.81 లక్షల కోట్లను కేటాయించిన విషయం తెలిసిందే. కాగా ఈ సారి మాత్రం రక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. కాగా, రక్షణ రంగానికి కేటాయించిన మొత్తం మూలధన వ్యయాన్ని రూ.2,19,306 కోట్లుగా నిర్మలా సీతారామన్ నిర్ణయించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.5,53,668 కోట్లుగా ఉంచారు. ఇందులో రక్షణ రంగానికి చెందిన ఉద్యోగుల పింఛన్ల కోసం రూ.1,71,338 కోట్లు కేటాయించారు. కీలకమైన రక్షణ రంగానికి మూల ధన వ్యయం కింద విమానాలు, ఏరో ఇంజిన్ల కోసం రూ.63,733 కోట్లు, నౌకాదళం కోసం రూ.25,023 కోట్లు కేటాయించారు. పౌర, శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, ఇతర త్రా ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, భాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. లోక్సభలో కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెడుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. నిర్మలమ్మ తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమకు మరింత ఊతమిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా రక్షణ దళాల ఆధునికీకరణకు ఈ బడ్జెట్లో పెద్దపీట వేశారు. 21.84 శాతం కేటాయింపులను పెంచారు. గతేడాది కేవలం 1.8లక్షల కోట్లనే కేటాయించగా, ఈ సారి దానిని రూ. 2.19 లక్షల కోట్లకు పెంచారు. జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదంపై నిత్యం పోరాడే రాష్ట్రీయ రైఫిల్స్కు కూడా నిధులను కేటాయించారు. గత మూడేళ్లతో పోలిస్తే అత్యధికంగా రూ.255 కోట్లు ఇచ్చారు. గతేడాది రూ.222 కోట్లు మాత్రమే కేటాయించారు. రక్షణ రంగంలో రహస్యమైనవిగా భావించే స్పెషల్ ప్రాజెక్టులకు కూడా రూ.1989.12 కోట్లను ఇచ్చారు.భారీగా కేటాయింపులు ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నేవీ, ఎయిర్ఫోర్స్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేయడానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రక్షణ రంగానికి భారీగా బడ్జెట్ను కేటాయించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరం కన్నా రూ.లక్ష కోట్లకు పైగా అదనపు మొత్తాన్ని రక్షణ రంగానికి ఇచ్చింది. అంటే గతేడాది కన్నా ఈ ఏడాది రక్షణ రంగానికి 15 శాతం నిధులను అదనంగా కేటాయించింది.

గతేడాదితో పోలిస్తే ఈ సారి రక్షణ శాఖకు బొనాంజా : 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్లు కేటాయించింది. మూలధన వ్యయాన్ని రూ.1,80,000 కోట్లుగా నిర్ణయించింది. సవరించిన అంచనాల దశలో అది రూ.1,86,454 కోట్లకు పెరిగింది. అయితే ఈ ఏడాది రక్షణ బడ్జెట్ను ఏకంగా రూ.7.84 లక్షల కోట్లుకు పెంచింది.దేశ త్రివిధ దళాలను ప్రపంచంలోనే అత్యంత ఆధునికంగా, స్వదేశీ ఆయుధాలతో సన్నద్ధం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ ఏడాది బడ్జెట్లో సైనిక ఆధునికీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లను కేటాయించారు. కాగా, గతేడాది రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, మానవరహిత వైమానిక వాహనాల కోసం రక్షణ శాఖ ఒప్పందాలు చేసుకుంది. ఈ క్రమంలో తాజా బడ్జెట్ కేటాయింపులు రక్షణ శాఖకు మరింత ఊతమివ్వనున్నాయి.

రక్షణ మంత్రి ఏమన్నారంటే?

మరోవైపు, బడ్జెట్పై రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. భద్రత, అభివృద్ధి, ఆత్మనిర్భర్ను బ్యాలెన్స్ చేస్తూ ఈ బడ్జెట్ను సిద్ధం చేశారని తెలిపారు.

రాష్ట్రంలో 72 లక్షల మందికి

# వైద్య పరీక్షలు

● రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం ● సంజీవని ప్రాజెక్టు సహకారంపై త్వరలో రాష్ట్రానికి బిల్ గేట్స్ రాక ● కుప్పంలోని తుమ్మిశిలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు పరిశీలించిన సీఎం చంద్రబాబు



కుప్పం, ఫిబ్రవరి 1: రాష్ట్రవ్యాప్తంగా 72 లక్షల మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్స్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం వెల్లడించారు. కుప్పం నియోజకర్గం శాంతిపురం మండలం తుమ్మిశి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. ఆ గ్రామంలోని ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను స్వయంగా పరిశీలించారు. సంజీవని ప్రాజెక్టు అమలు గురించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వివిధ అంశాలను తెలుసుకున్నారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యారోగ్య శాఖ రూపొందించిన డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చేందుకు నిపుణులైన వైద్యులతో పాటు ఔషధాలను ఇచ్చేలా సంజీవని ప్రాజెక్టు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యుత్తమ టెక్నాలజీ ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని వివరించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, టీసీఎస్ సహకారంతో ఈ డిజినెర్వ్ సెంటర్ ద్వారా ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు అమలుతో పాటు మరిన్ని రంగాల్లో సహకారం అందించేందుకు త్వరలోనే బిల్ గేట్స్ రాష్ట్రానికి రానున్నారని సీఎం వివరించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన సంజీవని చిత్తూరు జిల్లాకు విస్తరించామని .. ఈ ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో నమోదు అయిన వైద్య పరీక్షల వివరాలను డిజిటల్ గా మార్చామని అన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను విశ్లేషించి చికిత్సలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నిపుణులైన వైద్యుల ద్వారా వారికి చికిత్స చేయించడంతో పాటు ఔషధాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సంజీవని సేవల్ని సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుప్పం నియోజకవర్గంలో 80 వేల మంది హెల్త్ రికార్డులను తయారు చేశామని ఆయన వెల్లడించారు.

ఆరోగ్యపరమైన అంశాలపై స్కోరింగ్ : వైద్య పరీక్షల అనంతరం వ్యక్తుల ఆరోగ్యానికి సంబంధించి స్కోరింగ్ కూడా ఇచ్చేలా చర్యలు చేపడతామని సీఎం వివరించారు. 42 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. డయాబెటిస్, బీపీ, అనీమియా, హృద్రోగం తదితర అనారోగ్య సమస్యలకు సంబంధిత వైద్య నిపుణులతో ఔషధాలను ఇప్పించటంతో పాటు ప్రజారోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. త్వరలో వైద్య సలహాల కోసం ఏఐ డాక్టర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిజి నెర్వ్ సెంటర్ ద్వారా ఒక్క క్లిక్ తోనే వైద్యులు రోగులకు సంబంధించిన వివరాలన్నీ తెలుసుకునేందుకు అవకాశం ఉందన్నారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా నమోదు చేసిన తుమ్మిశి గ్రామస్థుల డిజిటల్ హెల్త్ రికార్డులను వారి ఆరోగ్య వివరాలను పరిశీలించిన ముఖ్యమంత్రి కొందరు అనీమియా లోపంతో బాధపడుతున్న మహిళలు, ఇతర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించటంతో పాటు వైద్య నిపుణుల సేవలు అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. తుమ్మిశి గ్రామంలో ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన ఓ వ్యక్తి కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షల సాయాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ప్రకృతి వ్యవసాయానికి

# కేంద్ర బడ్జెట్‌లో పెద్దపీట

● ఏపీ అభివృద్ధికి బలమైన పునాది ● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేంద్ర బడ్జెట్లో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ ఆంధ్రప్రదేశ్లో దాని విస్తరణకు రూ.155.32 కోట్ల కేటాయింపులు చేయడం కేంద్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ దేశ వ్యవసాయ రంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ఆయన కొనియాడారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు భూమి సారాన్ని కాపాడుకునే అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లాంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలకు ఈ కేటాయింపులు ఎంతో ఉపయోగకరంగా మారతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. రైతుల ఆదాయ వృద్ధికి స్పష్టమైన దిశ ఈరోజు కేంద్ర బడ్జెట్లో చిన్న, సన్నకారు రైతుల ఆదాయం పెంచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కేంద్రంగా రూపొందిన ఈ బడ్జెట్ రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు.కాయలు కాయని పాత చెట్ల స్థానంలో కొత్త చెట్ల నాటకానికి సాయం అందించడం ద్వారా తోటల ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని స్పష్టం చేశారు.

ఎన్డీఏ ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి వేగం : ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్న విశ్వాసాన్ని ఈ బడ్జెట్ మరింత బలపరుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సమగ్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఇది ప్రగతిశీల బడ్జెట్ : ఎఫ్‌టీసీసీఐ నేతల వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర బడ్జెట్ ప్రగతి శీల బడ్జెట్ అని, ఆర్థిక రంగం స్థిరత్వంపై కేంద్రం దృష్టి సారించిందని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ టీ సీసీఐ ) అభిప్రాయపడింది. ఆదివారం ఉదయం పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో పరిశ్రమ వేత్తల సమక్షంలో స్పందించిన ఎఫ్టీసీసీఐ అధ్యక్షులు రవి కుమార్, ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య ఆర్థిక స్థిరత్వం, కొనసాగింపు పై బడ్జెట్ బలంగా దృష్టి సారించిందని తెలిపారు. వృద్ధి మరియు ఆర్థిక క్రమశిక్షణ (ఫిస్కల్ ప్రుడెన్స్) మధ్య ప్రభుత్వం సమతుల్యతను పాటించిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రధాన ఆకర్షణ ఎంఎస్ఎంఈ రంగానికి ఇచ్చిన ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణకు గుండు సున్నా.. కార్పొరేట్లకు వరం

కేంద్ర బడ్జెట్‌పై సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని, కార్పొరేట్లకు వరంగా మారిందని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. ఆదివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, ఇది పూర్తిగా నిరాశజనకమని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం బడ్జెట్పై ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం నుండి కేంద్రానికి వేల కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ, తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరోసారి తెలంగాణ పట్ల వివక్ష చూపిందని ఆయన మండిపడ్డారు. విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని అన్నారు. వ్యవసాయ ఆధారిత దేశంలో, రైతుల సంక్షేమాన్ని కేంద్రం గాలికి వదిలేసిందని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ ) చట్టంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణమని అన్నారు. ఎరువుల సబ్సిడీలలో కోత విధించడం నల్లగొండ వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల రైతులపై పెనుభారం మోపుతుందని వివరించారు.చేనేత రంగానికి అన్యాయం:పోచంపల్లి, నారాయణపూర్, పుట్టపాక వంటి ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఎప్పటినుండో కోరుతున్నట్లుగా, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని ఎత్తి వేయకపోవడం శోచనీయమన్నారు. ముడి సరుకుల ధరలు పెరిగి నేతన్నలు ఇబ్బంది పడుతుంటే, బడ్జెట్లో వారికి ఎలాంటి ఊరట కల్పించలేదని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరోసిస్ బాధితుల పునరావాసానికి లేదా ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం విచారకరం. అలాగే రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) భూసేకరణకు సంబంధించి కేంద్ర వాటా నిధులపై స్పష్టత లేదు.

నిరుద్యోగం – ధరల పెరుగుదల:పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయని, దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే, యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణాళికలేవీ ఈ బడ్జెట్లో లేవని ఆరోపించారు. తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై మండిపడ్డారు. యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని సీపీఐ ఎంఎల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా.. పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని చివరగా, ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప, సామాన్య ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఒరిగేదేమీ లేదని, ఇది పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హక్కుల సాధన కోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పుతామని హెచ్చరించారు.

# చేనేత, టెక్స్‌టైల్స్, ఖాదీ హస్తకళల రంగాలకు శుభవార్త

● మెగా టెక్స్ టైల్స్ పార్కును ఏర్పాటు చేస్తామన్న సీతారామన్ ● నేషనల్ హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ ప్రోగ్రాం ద్వారా ఏర్పాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర బడ్జెట్లో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక ప్రకటనలు చేశారు. ప్రత్యేకించి టెక్స్టైల్స్, చేనేత, హస్తకళలు, ఖాదీ రంగాలకు శుభవార్తలు వినిపించారు. టెక్స్టైల్స్ రంగానికి ప్రభుత్వం తరపున సాంకేతిక విలువను జోడించే లక్ష్యంతో మెగా టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు. వీటివల్ల వస్త్రాల ఉత్పత్తి పెరగడంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఖాదీ వస్త్రాల ఉత్పత్తిని పెంచేందుకు, వాటికి అంతర్జాతీయ మార్కెట్ను సృష్టించేందుకు మహాత్మాగాంధీ గ్రామ్ స్వరాజ్ కార్యక్రమాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. భారతదేశ వస్త్ర పరిశ్రమను బలోపేతం చేసేందుకు 5 పథకాలను నిర్మల ప్రకటించారు. నేషనల్ ఫైబర్ స్కీమ్, మ్యాన్ మేడ్ అడ్ న్యూ ఏజ్ ఫైబర్స్ స్కీమ్, నేషనల్ హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ప్రోగ్రాం, టెక్స్- ఎకో ఇనీషియేటివ్, సమర్థ్ 2.0 ఫర్ మోడర్నైజ్డ్ స్కిల్లింగ్ అనే ఐదు పథకాలతో వస్త్ర పరిశ్రమను పురోగతి బాటలోకి తీసుకెళ్తామన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు ఉపాధి అవకాశాల కోసం టెక్స్టైల్స్ పరిశ్రమపై ఆధారపడి ఉన్నందున ప్రస్తుత మార్కెట్ అవసరాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దాన్ని తీర్చిదిద్దుతామని ఆర్థికమంత్రి చెప్పారు. అన్ని విషయాల్లో ప్రపంచ మార్కెట్తో పోటీపడే స్థాయికి భారత వస్త్ర పరిశ్రమను తీసుకెళ్తామన్నారు. టెక్స్టైల్స్ పరిశ్రమకు ఖ్యాతి గడించిన దేశంలోని 200 పారిశ్రామిక క్లస్టర్ల పునరుద్ధరణ కోసం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తామని నిర్మల తెలిపారు. వివిధ రంగాల్లో ఛాంపియన్లుగా నిలవగల స్మాల్ అండ్ మీడియా ఎంటర్ప్రైజెస్ (చిన్న, మధ్యతరహా వ్యాపారాలు) సృష్టి కోసం రూ.10వేల కోట్లను కేటాయిస్తామన్నారు.

టెక్స్టైల్స్ పరిశ్రమల విస్తరణతో ఉద్యోగావకాశాలు : "దేశ టెక్స్టైల్స్ పరిశ్రమల విస్తరణకు చేయూతను అందిస్తాం. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీంతోపాటు టెక్స్టైల్స్ పరిశ్రమల సాంకేతిక ఆధునికీకరణ కోసం ప్రత్యేక పథకాన్ని తెస్తున్నాం. సమర్థ్ 2.0 స్కీం ద్వారా టెక్స్టైల్ రంగంలోని కార్మికులు, నిపుణులకు కొత్త సాంకేతికలు, నైపుణ్యాలను చేరువ చేస్తాం. మెగా టెక్స్టైల్ పార్కుల ఏర్పాటు ప్రక్రియను శరవేగంగా చేపడతాం. మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్ పథకం ద్వారా ఖాదీ, చేనేత రంగాలకు చేయూతను అందిస్తాం" అని నిర్మల వెల్లడించారు.

మెగా టెక్స్టైల్ పార్కులు, సమర్థ్ 2.0 : లక్ష్యాలు ఇవే!

త్వరలో భారత సర్కారు ఏర్పాటు చేయబోతున్న మెగా టెక్స్టైల్ పార్కుల ప్రధాన లక్ష్యం వస్త్రాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడం. తద్వారా వస్త్రాల ఉత్పత్తి వ్యయం చాలావరకు తగ్గిపోతుంది. ఫలితంగా చౌక ధరలకే విదేశీ మార్కెట్లకు వస్త్ర ఉత్పత్తులను భారత వ్యాపారులు సప్లై చేయగలుగుతారు. సమర్థ్ 2.0 స్కీం ద్వారా దేశ వస్త్ర పరిశ్రమ, వస్త్ర రంగ నిపుణుల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేయనుంది. ఈ స్కీంలో భాగంగా వస్త్ర పరిశ్రమల కార్మికులు, నిపుణులకు కొత్త సాంకేతికతలు, తయారీ ప్రక్రియపై శిక్షణ అందిస్తారు.

టెక్స్టైల్స్ పరిశ్రమకు పెద్దపీట అందుకే!

భారతదేశ విదేశీ వాణిజ్యంలో మెజారిటీ వాటాను టెక్స్టైల్స్ పరిశ్రమలే అందిస్తున్నాయి. భారత దేశ వస్త్ర ఉత్పత్తులు, దుస్తులకు ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. తాజాగా యూరోపియన్ యూనియన్(ఈయూ)తో భారత్కు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) ఖరారైంది. అది అమల్లోకి వచ్చాక, భారత్ నుంచి ఈయూకు ఎలాంటి సుంకం లేకుండా దుస్తులు, వస్త్రాలను సప్లై చేయొచ్చు. అందుకోసమే ఈసారి బడ్జెట్లో టెక్స్టైల్స్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం ఇంతగా పెద్దపీట వేసింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో భారత వస్త్ర పరిశ్రమకు ప్రధాన పోటీ బంగ్లాదేశ్ నుంచి ఎదురవుతోంది. బంగ్లాదేశ్లోని గార్మెంట్ పరిశ్రమకు విదేశీ ఆర్డర్లు భారీగా వస్తున్నాయి. ఈ పోటీని ఎదుర్కొని నిలబడేలా భారత వస్త్ర పరిశ్రమను తీర్చిదిద్దేందుకు మోదీ సర్కారు నడుం బిగించింది.

ఖాదీ, చేనేత, హస్తకళా రంగాలపై ఫోకస్ : ఖాదీ, చేనేత, హస్తకళా రంగాల పరిశ్రమలు కూడా ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేయూతను అందించనుంది. ఉత్పత్తుల నాణ్యత, ఉత్పత్తి ప్రక్రియ, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి విభాగాల్లో వాటికి నిపుణులతో శిక్షణను అందించనుంది. తద్వారా విదేశాలకు ఆయా ఉత్పత్తులను సప్లై చేసేలా వాటిని సన్నద్ధం చేస్తుంది.



# బీసీలకు న్యాయం చేయండి

● పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి ● బీసీలకు బి ఫారంలు అన్ని పార్టీలు ఇవ్వాలి ● ముఖ్యమంత్రికి, అన్ని పార్టీలకు ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి చట్ట పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కోర్టు స్టే ఉందని ఇవ్వలేదు పార్టీ పరంగా బి ఫారాలు ఇవ్వడానికి అన్ని పార్టీలు బీసీలకు 42 శాతం బి ఫారాలు ఇచ్చి మాట నిలుపుకోవాలని కాంగ్రెస్ పార్టీని కోరారు కాంగ్రెస్ పార్టీ ఇస్తే అన్ని పార్టీలు కూడా ఇవ్వడా నికి ముందుకు వస్తాయన్నారు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇస్తే ఇక టిఆర్ఎస్ బిజెపి కూడా ఇస్తాయి లేదా దాటేస్తాయన్నారు.76 సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేశారు ఇక ముందు కూడా అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తామని వాగ్దానం చేసి అసెంబ్లీలో చట్టం చేసి జీవో తీసి కోర్టు స్టే సాకుతో తప్పించుకుంది కోర్టు స్టే వచ్చిన తర్వాత పార్టీ పరంగా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అనేకసార్లు ప్రకటించారు తీరా బీఫామ్ పత్రాలు ఇస్తున్న సమయంలో నోరు మెదపడం లేదు ఇప్పటికైనా మాట ప్రకారం పార్టీపరంగా 42 శాతం బి ఫారం లు ఇవ్వాలని కృష్ణయ్య ముఖ్యమంత్రిని పిసిసి అధ్యక్షున్ని కోరారు. అదే విధంగా హైకోర్టులో ఉన్న రిజర్వేషన్లు కేసును ఫుల్ బెంచ్ మీదకు తొందరగా తీసుకురావాలని అలాగే ప్రముఖ న్యాయవాదులు చేత వాదించాలని కోరారు. కేసు ఆధారాలు బలంగా ఉన్న 42 శాతం రిజర్వేషన్లు జీవో నెంబర్ 9 రాజ్యాంగ బద్దంగా చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఉంది ఎట్టి పరిస్థితులలో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-ఐ6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. దీనికి రాజ్యాంగ బద్దత యుంది. అలాగే చట్టబద్ధత కల్పించారు. కావున అసెంబ్లీ చట్టం చేశారు. 50 శాతం సీలింగ్ ను న్యాయపరమైన వాటిని అధిగామించాం. బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. రాష్ట్ర ప్రభుత్వం కులాల వారి లెక్కలు తీశారు. కులాల వారి లెక్కలు యుంటే జనాభా ప్రకారం పెంచ వచ్చుననే సుప్రీంకోర్టు తీర్పు యుంది. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున జనాభా లెక్కలు యున్న కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కేసు గెలువాలి. న్యాయం ముందు ఎలా గెలవదో చూస్తాం.

కేసు బలంగా ఉంది. ఇంకొక వైపు ప్రజా బీసీ ఉద్యమం బలంగా ఉంది. రిజర్వేషన్ల కేసు సందర్భంగా బీసీ బంద్ జరిపినప్పుడు దాని తీవ్రత చూశారు. కేసు బెంచ్ మీదకు రాకుండా వాదించకుండా ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుంది. బీసీల జీవితాలతో బీసీ ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతుంది. ప్రభుత్వం ఈ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు జరుగుతాయని హెచ్చరిస్తున్నాం.ప్రస్తుతం ప్రకటించిన మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 22 శాతం మాత్రమే కేటాయించారు ఎన్నికల వాగ్దానం కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం ప్రకటించి ఆచరణలో కేవలం 20 రెండు శాతం కేటాయించి బీసీలకు అన్యాయం చేశారు మోసం చేశారు గత ఎన్నికలలో 34 శాతం కేటాయించారు ఎప్పుడు ఇంకా తగ్గించి 121 మున్సిపాలిటీలలో కేవలం 38 కేటాయించి అన్యాయం చేశారు మున్సిపల్ కార్పొరేషన్ల పదకు కేవలం 3 మాత్రమే కేటాయించి అన్యాయం చేశారు ఒకవైపు రిజర్వేషన్లు కేసు హైకోర్టులో నడుస్తుంటే ప్రభుత్వం హైదరాబాదులగా చదివి చప్పుడు లేకుండా ఎన్నికలకు వెళ్ళవలసిన అవసరం ఏముంది రాష్ట్రం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి.

# కుల స్పృహతో ఉద్యమిస్తేనే రాజ్యాధికారం

● బీసీలు రెండుకులనాయకుల కపట ప్రేమలకు పడిపోవద్దు ● రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయ కర్త డాక్టర్ జె. పూర్ణ చదర్ రావు

అమరావతి బ్యూరో, ప్రతినిధి: రెండు కులాలు అధికారమే లక్ష్యంగా .. రాజకీయమే వృత్తిగా మార్చుకుని వారసత్వ రాజకీయాలతో .. అనాధిగా చేస్తున్న కుట్రలపై స్పష్టమైన అవగాహన పెంచుకుంటూ పదునైన వ్యూహాలతో అడుగులేస్తేనే బీసీలకు రాజ్యాధికారం సాకారమవుతుందని రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయ కర్త శ్రీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు గారు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ.. గవర్నర్పేటలోని బాలోత్సవ్ భవన్లో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీసీ మేధో మథనం' సదస్సుకు ఆయన హాజరయ్యారు. బీసీ చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు శ్రీ వీరవల్లి శ్రీనివాస్ గారు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల స్పృహ లేకపోతే బీసీ కులాలు ఏకతాటిపైకి రాలేరన్నారు.అంబేద్కర్ ఒక ఎస్సీల అభ్యున్నతికే బాటలు వేశారని అనుకోవడం సరికాదని, ఆయన బహుజనుల కోసం పోరాడాడని అర్థం చేసుకోవాలని సూచించారు. ఇదే విషయాన్ని పెరియార్ తమిళనాడులో ద్రవిడ కళగం రూపంలో కల్పించి విజయం సాధించారన్నారు. కులాల వారీగా చీల్చి రెండు కులాలు చూపే కపట ప్రేమకు అయోమయంలో పడి బీసీలు ఆగమాగం కావొద్దన్నారు. ప్రస్తుత రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ '( కులనిర్మూలన) ఎన్హిలేషన్ ఆఫ్ క్యాస్ట్' అనే డాక్యుమెంట్ ను చదవాలన్నారు. అంబేద్కర్ ఒక ఎస్సీల అభ్యున్నతికే బాటలు వేశారని అనుకోవడం సరికాదని, ఆయన బహుజనుల కోసం పోరాడాడని అర్థం చేసుకోవాలని సూచించారు. ఇదే విషయాన్ని పెరియార్ తమిళనాడులో ద్రవిడ కళగం రూపంలో కల్పించి విజయం సాధించారన్నారు. అక్కడ బ్రాహ్మణ ముఖ్యమంత్రి జయలలిత అయినా.. కానీ పాలనా అంతా బహుజనవాదంతోనే సాగిందన్నారు. మనోళ్లు కాని వారిని మనోళ్లు అనుకుంటున్నాం.'బీసీ మేధో మథనం' సదస్సుకు ఆయన హాజరయ్యారు. బీసీ చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు శ్రీ వీరవల్లి శ్రీనివాస్ గారు అధ్యక్షత వహించిన




ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల స్పృహ లేకపోతే బీసీ కులాలు ఏకతాటిపైకి రాలేరన్నారు. కులాల వారీగా చీల్చి రెండు కులాలు చూపే కపట ప్రేమకు అయోమయంలో పడి బీసీలు ఆగమాగం కావొద్దన్నారు. ప్రస్తుత రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే మనోళ్లు అయినవారిని కాదనుకుంటున్నామని, ఇంటి పేరు మారినా కులం పేరు మారదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి విజయ్కుమార్గారు, బీసీ చైతన్యవేదిక జాతీయ సలహాదారులు అక్కల బాబూగౌడ్ గారు, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మానేపల్లి వీవీఎస్ఎన్మూర్తి గారు, బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్వీ రావు గారు పాల్గొన్నారు.

# ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వం



అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, చిరంజీవి వంటి దిగ్గజాలు కేవలం వెండితెరపైనే కాదు.. నిజ జీవితంలో కూడా తమ సింప్లిసిటీతో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీరు ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం వెనుక వారి ఆధ్యాత్మిక దృక్పథం ప్రధాన పాత్ర పోషిస్తుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ వెనుక రహస్యం పరిశీలిస్తే.., రజనీకాంత్ హిమాలయాల యాత్రలు, మహావతార్ బాబాజీ బోధనలు వినేందుకు ఇష్టపడతారు. ఆయనకు షూటింగ్ లేకపోతే కేవలం సాధారణ పంచె, లుంగీలోనే కనిపిస్తారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ నుంచి సాహిత్యం, క్రమశిక్షణ అలవరుచుకున్నారు. ఈ వయసులో కూడా ఆయన సెట్స్‌లో అందరికంటే ముందు ఉండి అందరినీ గౌరవిస్తారు. అంతేకాదు యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఈ వయసులోను నటిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి మొదటి నుంచి హనుమంతుడి భక్తుడు. సామాన్య కుటుంబం నుండి గ్లామర్ ప్రపంచంలోకి వచ్చి మెగాస్టార్‌గా ఎదిగేందుకు ఎంతో శ్రమించారు. ఒదిగి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత. పై ముగ్గురూ కొత్త వారితో కూడా ఎంతో ఆప్యాయంగా మాట్లాడే నైజం ఉన్నవారు. లగ్జరీ కంటే సాధారణ ఆధ్యాత్మిక జీవితం గడిపేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు. అహంకారం వీడితేనే అసలైన సుఖం నిజానికి ఏ మనిషి అయినా అహంకారం వీడితేనే సుఖం. ఎంత సింపుల్‌గా జీవిస్తే అంత మేలు! అనేది అక్షర సత్యం. ఈ స్టార్లందరూ తమలోని 'అహాన్ని' పక్కన పెట్టారు కాబట్టే వేల కోట్ల ఆస్తి ఉన్నా సామాన్యుడిలా జీవించేందుకు వెనకాడరు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఎదుటి మనిషిని గౌరవించడం తన మూలాలను మర్చిపోకపోవడం అని వీరు నిరూపిస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అరవింద్ స్వామి చెప్పిన ఈ సంఘటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది. తళపతి (1991) షూటింగ్ సమయంలో సెట్లో ఒక బెడ్ పై అరవింద్ స్వామి ఆదమరిచి నిద్ర పోయారు. అయితే అది రజనీకి కేటాయించిన బెడ్ అనే విషయం అతడికి తెలియదట. అయితే ఆ సమయంలో అక్కడికి వచ్చిన రజనీకాంత్ ఆ దృశ్యం చూసారు. అయితే అతడిని నిద్రలేపి డిస్టర్బ్ చేయలేదు. ఎవరో కొత్త కుర్రాడు.. పాపం అలసిపోయి నిదురపోతున్నాడు.. అని తను చాప తీసుకుని నేలపైనే నిదురించా రట. అయితే కాసేపటికి నిదుర లేచి చూశాక అరవింద స్వామి షాక్ అయ్యారట. ఈ విషయాన్ని ఇప్పుడు అతడు గుర్తుచేసుకున్నారు.

## సింగీతం శ్రీనివాసరావు, నాగ్ అశ్విన్ న్యూ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్

ఒరిజినాలిటీకి, వినూత్న ప్రయోగాలకు చిరునామాగా నిలిచిన లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు ఇప్పుడు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి 2898 ఏడికి క్రియేటివ్ సహకారం అందించిన తర్వాత, ఇప్పుడు సింగీతం స్వయంగా దర్శకత్వ బాధ్యతలు తీసుకుంటూ ఎస్.ఎస్.ఆర్61ని



తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఇవాళ పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సింగీతం క్రియేటివిటీ, ఆయన సినిమాలపై ఉన్న ప్రేమ, తరతరాల దర్శకులపై ఆయన ప్రభావాన్ని గుర్తు చేసే క్లిప్స్ ఆకట్టుకున్నాయి. పుష్పక విమానం, ఆదిత్య 369 లాంటి క్లాసిక్స్‌ను మరోసారి గుర్తు చేశాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌పై నాగ్ అశ్విన్ నిర్మిస్తున్నారు. అనుభవం, ఆధునిక ఆలోచనలు కలిసి వస్తున్న ఈ కాంబినేషన్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం సినిమాకు మరింత ఎనర్జీని తీసుకురానుంది. వైజయంతి మూవీస్ ఈ చిత్రాన్ని సింగీతం కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా అభివర్ణించింది.



## టాలీవుడ్ క్రేజీ బ్యూటీలకి అక్కడ భారీ ఎదురుదెబ్బ..?

తెలుగు సినీ పరిశ్రమలో చాల తక్కువ టైములో మంచి క్రేజ్ ను తెచ్చుకున్న బ్యూటీలలో కృతిశెట్టి, శ్రీ లీల ముందు వరుసలో ఉంటారు. వీరిద్దరూ కూడా టాలీవుడ్ ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన తక్కువ టైమ్ లోనే అనేక సినిమాలలో నటించారు. వీరిద్దరూ చాల తెలుగు మూవీలలో నచించి ఫుల్ క్రేజ్‌ను సంపాదించుకున్న కూడా వీరికి టాలీవుడ్‌లో ఎక్కువ సంఖ్యలో విజయాలు మాత్రం దక్కలేదు. దీనితో వీరికి తెలుగులో అవకాశాలు రోజు రోజుకి తగ్గుతూ వస్తున్నాయి. ఇక ఈ ఇద్దరు బ్యూటీలు ఓన్లీ టాలీవుడ్ ఇండస్ట్రీపై మాత్రమే కాకుండా వేరే ఇండస్ట్రీలపై కూడా ఫోకస్ పెడుతున్నారు. అందులో భాగంగా ఈ ఇద్దరు నటీమణులు తాజాగా తమిళ్ మూవీల్లో నటించారు. రీసెంట్‌గా కృతి శెట్టి, కార్తీ హీరోగా నటించిన వా వత్తియర్ అనే సినిమాలో హీరోయిన్‌గా నటించింది. శ్రీ లీల, శివ కార్తికేయన్ హీరోగా నటించిన పరాశక్తి అనే సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ రెండు సినిమాలు కూడా ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల అయ్యాయి. మంచి అంచనాల నడుమ విడుదల అయినా ఈ రెండు సినిమాలు కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. అలా తమిళ ఇండస్ట్రీని నమ్ముకున్న ఈ ఇద్దరు భామలకి తాజా మూవీల ద్వారా ఎదురు దెబ్బలే తగిలాయి అని చాల మంది అభిప్రాయ పడుతున్నారు.



## ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్-2 జెర్సీ ఆవిష్కరణ



చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి నెలలో విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న 'ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్-2' జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం బందరు రోడ్డులోని వివంతా హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్, బుల్లితెర నటుడు ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, టోర్నమెంట్ జెర్సీ లను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 నమూనాను ఆదర్శంగా తీసుకుని ఈ లీగ్ నిర్వహించడం స్ఫూర్తిదాయకమ న్నారు. గత 18 నెలలుగా రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# క్రీడల కోసం ఖేలో ఇండియా మిషన్

- రాబోయే దశాబ్ద కాలంలో క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యం
- అట్టడుగు స్థాయి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, ప్రపంచ స్థాయి శిక్షణ
- నిరంతర క్రీడా పోటీల నిర్వహణపై మిషన్ ప్రధానంగా దృష్టి




కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2026 లో భారతదేశాన్ని క్రీడల రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టేందుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రకటన చేసింది. గతంలో విజయవంతమైన 'ఖేలో ఇండియా' కార్యక్రమాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ, రాబోయే దశాబ్ద కాలంలో క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్' ను ప్రారంభిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. క్రీడా రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలకు బలమైన వేదికగా నిలుస్తుందని ఆమె ఈ సందర్భంగా సభలో ప్రకటించారు.

ఈ ఖేలో ఇండియా మిషన్ ద్వారా అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. కోచ్లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ పరిశోధనలు, అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన, నిరంతర క్రీడా పోటీల నిర్వహణపై ఈ మిషన్ ప్రధానంగా దృష్టి సారిస్తోంది. 'ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడా ప్రతిభను వ్యవస్థబద్ధంగా పెంపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దానిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే పదేళ్లలో క్రీడారంగాన్ని పూర్తిగా మార్చే 'ఖేలో ఇండియా మిషన్'ను ప్రారంభిస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఖేలో ఇండియా మిషన్ ద్వారా అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.

2030, 2036 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగు : 2030లో అహ్మదాబాద్ వేదికగా జరిగే 100వ కామన్వెల్త్ గేమ్స్, అలాగే 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయానికి ప్రాధాన్యం సంతరించుకుంది. పదేళ్ల దీర్ఘకాలిక ప్రణాళికతో క్రీడలలో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. 'ఖేలో ఇండియా'ను జాతీయ గుర్తింపులో భాగంగా మార్చడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది.

ఖేలో ఇండియా – ప్రయాణం : యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2016--17లో రూపొందించిన ఈ ఖేలో ఇండియా.. 2018 జనవరిలో తొలి ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్తో అధికారికంగా ప్రారంభమైంది. ప్రారంభంలో ఒక్క ఈవెంట్కే పరిమితమైన ఈ కార్యక్రమం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పునరుజ్జీవింపజేసే ఉద్యమంగా మారింది. అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభను గుర్తించి, శిక్షణ, మౌలిక వసతులు, ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఖేలో ఇండియా ఇప్పటికే వేలాది మంది యువ క్రీడాకారులకు దారి చూపింది. ఇప్పుడు అదే కార్యక్రమాన్ని 'ఖేలో ఇండియా మిషన్'గా విస్తరించడంతో

భారత క్రీడారంగంలో కొత్త యుగానికి నాంది పడినట్టేనని క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆదివారం పార్లమెంట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో క్రీడా రంగానికి భారీ ప్రోత్సాహం లభించింది. క్రీడా వస్తువుల రంగానికి రూ. 500 కోట్ల కేటాయింపుతో ఇది ప్రధాన లబ్ధిదారుగా నిలిచింది. అలాగే, యువజన మరియు క్రీడా మంత్రిత్వ శాఖకు కేటాయింపులు రూ. 1000 కోట్లకు పైగా పెరిగాయి. గత బడ్జెట్లో ఈ మంత్రిత్వ శాఖకు రూ. 3346.54 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పుడు అది రూ. 4479.88 కోట్లకు పెరిగింది. ముఖ్యంగా, క్రీడా వస్తువుల రంగానికి ప్రత్యేక

24.30 కోట్ల నుండి రూ. 20.30 కోట్లకు తగ్గించారు. ఖేలో ఇండియా కార్యక్రమానికి రూ. 924.35 కోట్లు కేటాయించారు, ఇది గత సంవత్సరం కేటాయించిన రూ. 1000 కోట్ల కంటే స్వల్పంగా తక్కువ. అయితే, గత సంవత్సరం వాస్తవ వ్యయం రూ. 700 కోట్లుగా ఉంది. కామన్వెల్త్ క్రీడలకు సహాయం కూడా భారీగా పెరిగింది, దీనికి కేటాయింపు రూ. 50 కోట్లుగా ఉంది, ఇది గత సంవత్సరం కేటాయించిన రూ. 28.05 కోట్ల కంటే 78 శాతం ఎక్కువ. కామన్వెల్త్ క్రీడలు జూలై-ఆగస్టులో స్కాట్లాండ్లో జరగనున్నాయి. ఇతర రంగాలకు కేటాయింపులుజాతీయ క్రీడా విశ్వవిద్యాలయం – రూ. 46.98 కోట్లు (గత




కేటాయింపు ఉండటం ఇదే మొదటిసారి. కేటాయింపుల వివరాలు అథ్లెట్లకు శిక్షణ కోసం అవసరమైన సహాయాన్ని అందించే బాధ్యత వహించే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)కి రూ. 917.38 కోట్ల నిధులు కేటాయించారు, ఇది గత సంవత్సరం కేటాయించిన రూ. 880 కోట్ల కంటే గణనీయమైన పెరుగుదల. నేషనల్ డోప్ టెస్టింగ్ లాబొరేటరీ మరియు నేషనల్ యాంటీ-డోపింగ్ ఏజెన్సీ (నాడా) బడ్జెట్లను వరుసగా రూ. 28.55 కోట్ల నుండి రూ. 23 కోట్లకు మరియు రూ.

సంవత్సరం రూ. 78.64 కోట్లు)జాతీయ క్రీడా అభివృద్ధి నిధి – రూ. 5 కోట్లు (గత సంవత్సరం రూ. 3 కోట్లు)క్రీడాకారులకు ప్రోత్సాహకం – రూ. 40 కోట్లు (గత సంవత్సరం రూ. 28 కోట్లు)జాతీయ క్రీడా సమాఖ్యలు – రూ. 425 కోట్లు (గత సంవత్సరం రూ. 400 కోట్లు)ఖేలో ఇండియా కార్యక్రమం ఖేలో ఇండియా మిషన్గా మారనుంది డ్జెట్ను సమర్పిస్తూ, సీతారామన్ రెండు రంగాలపై దృష్టి సారించారు – ఖేలో ఇండియా మిషన్ మరియు క్రీడా వస్తువులు.

## దేవిక సిహాగ్ చరిత్రాత్మక టైటిల్



ఆదివారం నాడు దేవిక సిహాగ్ వరల్డ్ టూర్ 300 టైటిల్ గెలుచుకున్న మూడవ భారతీయ మహిళల సింగిల్స్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. బ్యాంకాక్లో జరిగిన ఖూణ 250,000 థాయిలాండ్ మాస్టర్స్ విజేతగా నిలిచింది. గత సంవత్సరం మలేషియా ఇంటర్నేషనల్ను గెలుచుకోవడం ద్వారా తన తొలి దీఔఖీ ఇంటర్నేషనల్ టైటిల్ను గెలుచుకున్న 20 ఏళ్ల అన్సీడెడ్ ఇండియన్, ఫైనల్లో ఆధిక్యంలో ఉండగా, ఆమె ప్రత్యర్థి ఫైనల్లో గాయంతో రిటైర్ అయ్యారు. 63వ ర్యాంక్లో ఉన్న ఈ యువ క్రీడాకారిణి టోర్నమెంట్లో అద్భుతమైన పరుగును నమోదు చేసింది. మరియు ఫైనల్లో కూడా ఆధిక్యంలో ఉంది. వరుస సెట్-గెలుపు కార్డులపై ఉంది, కానీ ఆమె ప్రత్యర్థి మ్యాచ్ నుండి రిటైర్ కావడంతో ఆమె ముగింపుకు ముందే రజత పతకాన్ని కైవసం చేసుకుంది. సూపర్ 300లో విజేతగా నిలిచి టోర్నమెంట్లో మహిళల సింగిల్స్ టైటిల్ను గెలుచుకున్న మూడవ భారతీయురాలిగా ఆమె సైనా నెహ్వాల్ మరియు పివి సింధుతో చేరింది."నా శిక్షణ భాగస్వాములు బాగా రాణిస్తున్నప్పుడు నేను ఎప్పుడూ చాలా ఉత్సాహంగా ఉంటాను. దేవిక నాతో మరియు కోచ్ ఇర్వాన్సాతో బెంగళూరులో శిక్షణ పొందుతుంది మరియు ఆమె అంకితభావం దగ్గరగా చూడటం అద్భుతంగా ఉంది," అని సింధు తన శిక్షణ భాగస్వామిని ప్రశంసిస్తూ శ ని తీసుకుంది. ఆమె బలం మరియు కండిషనింగ్పై నా బృందంతో చాలా దగ్గరగా పనిచేసింది మరియు ఆమె ఆట పెరగడం, పరిణతి చెందడం మరియు దశలవారీగా అభివృద్ధి చెందడం నేను వ్యక్తిగతంగా చూశాను. ఈ విజయం ఆమె ప్రతిరోజూ చూపించిన క్రమశిక్షణ, కృషి మరియు నమ్మకానికి ప్రతిబింబం. ఆమె పట్ల చాలా గర్వంగా ఉంది."భారత బ్యాడ్మింటన్లో టీనేజర్ ఎదుగుదల స్థిరంగా ఉంది. ఆమె ఆగస్టు 2025లో మలేషియా ఇంటర్నేషనల్లో తన తొలి అంతర్జాతీయ టైటిల్ను గెలుచుకుంది మరియు 2025 వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్లో భారతదేశం యొక్క మిశ్రమ జట్టు కాంస్య పతకంలో కూడా కీలక పాత్ర పోషించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044